స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 59 : : హైదరాబాద్, శుక్రవారం 3-3-1961 : : 4 పేజీలు; 7 నయాపైసలు

అఖిలభారత పశు కోళ్ళ ప్రదర్శనలు

హైదరాబాద్, మార్చి 2: హైదరాబాదు, ప్రదర్శన మైదానములో ఈ నెల 5 నుంచి 12 వరకు అఖిల భారత పశువుల, కోళ్ల ప్రదర్శనము జరుగుతుంది. మార్చి 5 న ఉ॥ 11 గంటలకు కేంద్ర మంత్రి శ్రీ కె. సి. రెడ్డి ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు. సాయంత్రము 4 గంటలకు వీరే ఆంధ్రప్రదేశ్ గోసంవర్ధన సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేస్తారు. మార్చి 7 న సాయంత్రం 5-30 గంటలకు కేంద్రవ్యవసాయ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప అఖిలభారతపశుపోషకుల సమావేశాన్ని ప్రారంభిస్తారు. మార్చి 10 న సాయంత్రం 5-30 గంటలకు అఖిల భారత కోళ్ళ పెంపకందార్ల సమావేశం ప్రారంభించ బడుతుంది. 12 న సా॥ 5 గంటలకు అఖిలభారత పశువుల, కోళ్ళ ప్రదర్శనలో నెగ్గినవారికి బహుమతులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యపంచిపెడతారు.

ప్లాట్ల వేలం అమ్మకము

స్థిరాస్తి కాళము

మలక్పేట్ రాబాద్‌కు పోవు సిమెంటురోడ్డు పైన మహా దీజంగ్ సైడియంకు ఆనుకొనియున్న 3 విడివిడి ప్లాట్లు సుమారు 300 నుండి 350 చ. గ. వైశాల్యముగల వాటిని 5-3-1961 ఆదివారం ఉ॥ 10-0 గం॥ నుండివేలంలో అమ్మబడును.

ఇతర వివరములు:

ఆంధ్ర జనతా అక్షనీర్స్
4-2-92, బడీచావిడి రోడ్,
సుల్తాన్‌బజార్ – హైదరాబాద్ – (ఆం. ప్ర.)
(B. A. P.)

పంచాయతీ పాలన ఫలితాల మదింపునకు కమిటీ ఏర్పాటు

హైకోర్టు తీర్పులదృష్ట్యా అవసరమైన చర్యలు

తీసుకొనుటకు తానుసిద్ధమేనని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, మార్చి 2

రవాణా మంత్రికి, సహకార సంఘాల రిజిస్ట్రారుకు వ్యతిరేకముగా యీమధ్యనే హైకోర్టు యిచ్చిన తీర్పుల దృష్ట్యా అవసరమైన చర్యను తీసుకొనుటకు తానుసిద్ధముగా నున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ డి- సంజీవయ్య నేడు రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

హైకోర్టు తీర్పులను గూర్చి శ్రీ పి. సుందరయ్య, శ్రీ జి. లచ్చన్న, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి బడ్జెట్ చర్చా సందర్భమున ప్రస్తావించగా ముఖ్యమంత్రి కల్పించుకొని సభ్యులు రంగు అద్దాలతో విషయాలను చూడగూడదనీ కేవలం పరిపాలనా చర్యలయిన వాటికి రాజకీయ రంగును వేయకూడదని, తీర్పానములందలి కొన్ని విషయాలనే శాక పరిధివాక్యాన్ని పరిశీలించాలని చెప్పారు.

కేంద్రంచే స్థాపింపబడుపరిశ్రమలను ఆంధ్రరాష్ట్రంలోనెలకొల్పజేయాలను వాదనను బలపరచుటకు కావలసిన విషయాలను సేకరించాలని శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి చేసినసూచనను ప్రస్తావించి శ్రీ సుబ్బారెడ్డి స్వయముగా పరిశ్రమల మంత్రిగా పనిచేశారు. ఈ విషయంలో ఆయన ఎట్టి ప్రయత్నాలు చేశాడో చెప్పదలచుకొని లేడు. ఎంత తక్కువగా యీ విషయాన్ని గూర్చి ఆయన మాట్లాడితే అంతమంచిది. మంత్రివర్గంనుండి ఆయన రాజీనామా చేసినప్పటినుండి భారీ, లఘు శ్రమల అభివృద్ధికి; రాష్ట్ర ఖనిజ సంపదల అన్వేషణకు మూడు అభివృద్ధికార్పొరేషన్లు స్థాపించబడినవి". అని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రమును పారిశ్రామికము చేయుటలో ప్రభుత్వం యేమీ పట్టనట్టుగా లేదు. రెండు ఎరువుల ఫ్యాక్టరీలు, ఒక మందుల ఫ్యాక్టరీ స్థాపించబడనున్నవి. కేంద్రం తలపెట్టిన రెండు భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలందు ఒకటి ఆంధ్రలో నెలకొల్పే అవకాశం మెరుగుగా ఉంది. అంతేగాక ఖనిజ సంపదను పరిశోధించుటకు భూతత్వ నిపుణులసేవలను వినియోగించుకొనుటకు ప్రభుత్వం తలపెట్టింది.

ఆస్తి, ఆర్జన వివరాలు తెలుపడం అవసరం

అసెంబ్లీ కాంగ్రెసు సభ్యులకు పార్టీ కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 2

కాంగ్రెస్ సంస్థ ఆదేశానుసారం రాష్ట్రంలోని కాంగ్రెసు పక్షానికి చెందిన శాసన సభ్యులు చాల మంది అఖిలభారత కాంగ్రెసు సంస్థకు సొంత ఆస్తులు, ఆర్జనగురించి వార్షిక నివేదికలు అందచేయలేదని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో రాష్ట్ర శాసన సభ కాంగ్రెసు పక్ష కార్యదర్శి సభ్యులకు చాలా పర్యాయములు లిఖిత పూర్వకంగా గుర్తు చేశారని, కాంగ్రెసు కేంద్ర సంస్థ ఆదేశాలకనుగుణంగా మరో సారి దీనిని గురించి సభ్యులకువిజ్ఞప్తిచేశారని తెలుస్తున్నది.

రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా చేయాలి

శాసన సభ బడ్జెట్ చర్చా సందర్భమున సభ్యుల సూచన

హైదరాబాద్, మార్చి 2

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గం రాజీనామాచేసి, తమ పార్టీ వారిచే చేయబడిన అరోపణలన్నీ తప్పని ఋజువు పరచు వరకు తిరిగి అధికారం స్వీకరించ గూడదని నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి.సుందరయ్య సూచించారు.

1961-62 బడ్జెట్ అంచనాల 5 వ రోజు చర్చనుముగిస్తూ బంధువులయెడ పక్షపాతం, అన్యాయముగాతనయిష్టులకే ఉపకారములు చేయుటకు సంబంధించినవై పరిపాలనా లోపం కలిగిందనిచేయబడిన 45 ఆరోపణలలోఒక్కదానినైనా ఖండించలేదని శ్రీ సుందరయ్య అన్నారు.

మంత్రులు, అధికారుల నడవడిని గూర్చి యీ మధ్యనే హైకోర్టు కూడ ఒక తీర్పు నిచ్చింది. చేయబడిన ఆరోపణల వలన ప్రజలకు మంత్రి వర్గంపై నమ్మకం సడలిందని ఋజువగుచున్నది. ఇట్టి పరిస్థితులందు మంత్రివర్గం అధికారమునకు అంటిపెట్టుకొని యుండుట సబబు కాదు. ఈ వాతావరణంతో మంత్రి వర్గము దేనినికూడ సాధించలేదు తృతీయ ప్రణాళిక విజయవంతంగా ప్రస్తుత మంత్రివర్గముచే నిర్వహింప బడుతుందని ఆశించలేము.

తాను చేసిన సూచనను మంత్రులు తీవ్రంగా ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తు, దేశ శ్రేయస్సు దృష్ట్యా పదవులను వదలాలని, అలా రాజీనామాచేసిన ఒక సత్సంప్రదాయాన్ని యేర్పాటు చేసినట్లు అవుతుందని శ్రీ సుందరయ్య కోరారు.

తమగౌరవాన్నీ పరిపాలన నెరపుచున్న కాంగ్రెస్ పార్టీ గౌరవాన్నీ కాపాడుకొనుటకు మంత్రివర్గం రాజీనామా యిచ్చి చేయబడిన ఆరోపణలను బహిరంగముగావిచారింప జేయాలని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ లచ్చన్న కాంక్షించాడు.

ఈమధ్యనే బస్ రూట్ల జాతీయీకరణవిషయంలోను సహకార సంఘాల సభ్యుల నామినేషన్ పైనను హైకోర్టుయిచ్చిన తీర్పులను ప్రస్తావించి, వర్గతత్వాలు, వర్గరాజకీయాలు రాష్ట్రమందలి సహకార సంఘాల స్థాపనలో పనిచేయు విధానంలో గత చాలా సంవత్సరాలనుండి ఉన్నట్లు అని ఋజువుచేయుచున్నవి. సహకార సంస్థలందు వర్గ రాజకీయాలకు, ముఠా తత్వాలకు ఎంతతొందరగా స్వస్తి చెపుతే ఆ సంస్థలు అంత తొందరగా పురోగమించగలవని శ్రీ లచ్చన్న చెప్పారు.

రవాణా మంత్రి శ్రీ ఎస్. వి. పిట్టాభిరామారావు హైకోర్టుతీర్పుపై సమర్పించిన రాజీనామాను అంగీకరించాలని గౌరవమంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి (కాం) ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి చేశారు. సంస్థయొక్కయు మంత్రుల యొక్కయు గౌరవమును కాపాడుటకు రాజీనామానంగీకరించుట ముఖ్యమని ఆయనతెలిపారు.

హైకోర్టు శ్రీ పట్టాభికి వ్యతిరేకముగా తీర్పునిచ్చుటతో ఆయన తన బాధ్యతను గ్రహించి రాజీనామా నిచ్చినందుకు శ్రీ సుబ్బారెడ్డి ఆయనను అభినందించారు.

కొన్ని సహకార సంస్థలకు సభ్యులమ నామినేట్ చేసినందుకు సహకార సంఘాల రిజిస్ట్రారుకుకూడ హైకోర్టు వ్యతిరేకమైనతీర్పునిచ్చింది. రిజిస్ట్రారు ఇతరులనే ప్రభావితులై చర్య తీసుకొన్నట్లు తీర్పులోపేర్కొనబడిందని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

"మనము యే ముఖం పెట్టుకొని ఇచట కూర్చోగలం?" అని శ్రీ సుబ్బారెడ్డి ప్రశ్నించారు. పై విషయాన్ని విచారించుటకు ఒక సంఘాన్ని నియమించాలని ఆయనసూచనచేశారు. వర్గ లాభాలకై సహకారసంస్థలందు కల్పించుకొనుటను శ్రీ సుబ్బారెడ్డి వ్యతిరేకించారు. పరిపాలన ప్రజలలో నమ్మకము కలిగించునదై ఉండాలని ఆయన అన్నారు.

రాష్ట్రబడ్జెట్‌పై చర్చకు సమాధాన మిస్తూ ఆర్థికమంత్రి అంగీకారం

తెలంగాణా అభివృద్ధి ఏమాత్రం నిర్లక్ష్యం చేయబడలేదని వివరణ

హైదరాబాద్, మార్చి 2

భారతప్రభుత్వపు క్రొత్త పెన్షన్ నిబంధనలు రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు వర్తింప చేయబడగలవని ఇందువల్ల సాలీనా రు. 15 లక్షల ఖర్చు ప్రభుత్వానికి పెరుగగలదని ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

1961-62 రాష్ట్రబడ్జెట్ పై శాసనసభలో ఐదురోజులుసాగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి జాతీయం చేయబడినపాఠ్యపుస్తకాలు ప్రైవేటు ఏజన్సీలద్వారా కాక ఇక నుండి పంచాయత్ సమితుల ద్వారా విక్రయించ బడగలవని వెల్లడి చేశారు.

బడ్జెట్ పై జరిగిన ఈ ఐదురోజుల చర్చలో మొత్తం 70 మంది సభ్యులు పాల్గొన్నారు. హామబాధితులకు ఇచ్చే నగదు సహాయం తలకు రు. 31 వరకు పెంచాలన్న సూచన ఆచరణ సాధ్యంకాదని ప్రభుత్వం ఎక్కడయినా కరువు కాటకాలు సంభవించినచో పరిస్థితుల తీవ్రతను బట్టిశిస్తు రెమిషన్‌ను ఇతర సహాయాలను చేస్తున్నదన్నారు. ప్రభుత్వం ప్రయిమరి స్కూళ్ళ ఉపాధ్యాయుల ప్రాతిపదిక వేతనం రు. 35 నెంకడరీ టయిన్డు టీచర్ల వేతనం రు. 50 చేయ నిర్ణయించినదని గూడా వీరు సూచించారు.

షెడ్యూల్డు కులాలు, వెనకబడినతరగతులకు ఇచ్చే సహాయం తగ్గించబడలేదని ఇది ఒక కోటి రూపాయల వరకు పెంచబడిందని అన్నారు ఆర్థిక మంత్రి. జిల్లా పరిషత్తు పంచాయత్ సమితుల నిర్వహణపై నివుణులు మరియు అసెంబ్లీ సభ్యులతో కూడిన మదింపు కమిటినివేసి పంచాయత్ రాజ్ ఫలితాల సమీక్షించుటకు శ్రీ బ్రహ్మానందరెడ్డి అంగీకరిస్తూ వీని నిర్వహణను పటువురు ప్రశంసించారని తెలిపారు. పరిపాలనా సంస్కరణల కమిటీ రిపోర్టును మంత్రిమండలి ఉప సంఘం పరిశీలిస్తున్నదని ఈఉపసంఘం ఆమోదించినతర్వాత ఆనిఫారసులు అమలుపరచబడగలవని అన్నారు. ఇంకా వీరు ఓల్డు ఏజ్ పెన్షన్ స్కీమ్‌ను సమర్థించారు. హైదరాబాద్‌లో, ఒకటి విజయవాడలో మరొకటి శిశుకగృహాలు ఏర్పరచబడగలవని రాష్ట్ర రాజధానిలో పిల్లల సంరక్షణ గృహం ఏర్పరచబడగలదని సూచించారు.

మద్యనిషేధానికై ప్రత్యేకశాఖ ఏర్పాటుకుగాను రు. 32లక్షలు కేటాయించబడలేదని రు 6.7 లక్షలు మాత్రమేప్రత్యేకించబడినవనిచెప్పారు. ప్రభుత్వంచే తెలంగాణాప్రాంతం నిర్లక్ష్యం చేయబడుతున్నదన్న ఆరోపణలు సరికాదన్నారు. తెలంగాణాపై గడచిన సంవత్సరాలలో చేసినఖర్చును చూచిన ఈ అంశం బోధపడగలదని ఈప్రాంతాలపై ప్రత్యేకించిన డబ్బు ఆంధ్రపై ఖర్చు చేయబడ లేదని తెలంగాణా ఆంధ్రలకు 1:2 నిష్పత్తిలో డబ్బు ప్రత్యేకించడమవుతున్నదని కొన్ని సందర్భాలలో ఈనిష్పత్తికన్నా అధికంగానే తెలంగాణాకు ప్రత్యేకించడం జరిగిందని తెలంగాణాఆర్థులు సెక్యూరిటీలు భద్రంగానే ఉన్నాయని మూడవ ప్రణాళికలో తెలంగాణాకు అదనముగా రు. 15కోట్లు కేటాయించబడినవని ఈమొత్తంకలుపుకొని తెలంగాణాకు కేటాయించినది 117 కోట్లు కాగలదన్నారు.

శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలకై ప్రత్యేక అభివృద్ధి బోర్డు నిర్మాణానికి ఆర్థికమంత్రి అంగీకరించలేదు మంచినీటి బావుల సమకూర్చడానికి క్రొత్తపథకాలు చేపట్టబడుతున్నవని. ఈ నిమిత్తమై ప్రత్యేకించబడిన రు. 5 కోట్లలో రు. 2.8 కోట్లు గ్రామాలపై ఖర్చుచేయబడగలదని ఆర్థికమంత్రి తెలిపారు.

గమనిక

నేడు హోళి సందర్భముగా మా కార్యాలయమునకు సెలవు. కావున రేపటి పత్రిక వెలువడదని పాఠకులు గమనింప ప్రార్థన.

గో. ప. మే.

ఒలింపిక్ క్రీడాకారుడుమిల్ఖాసింగ్

న్యూఢిల్లీ, మార్చి 2

భారత ఒలింపిక్ స్ప్రింటర్ మిల్ఖాసింగు సైన్యమునుండి రాజీనామాచేశాడు. 1958లో సైన్యమున చేరిన మిల్ఖాసింగు యీ మధ్యనే జమేదార్ పదవికి ప్రమోట్ చేయబడి హైదరాబాదుకు అంపబడి యుండెను. అచటినుండి నిన్ననే అతడు ఇచటికి వచ్చాడు. అతడు క్రీడలందు అధిక శ్రద్ధవహించు నుద్దేశముతో రాజీనామా చేసినట్లు తెలిసింది

ఎలిజబెత్‌రాణి భారతయాత్ర సమాప్తి

25 రోజుల యాత్రానంతరం టెహరాన్‌కు ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 2

25 రోజుల పాటు భారత దేశమును దర్శించిన తర్వాత నేటి ఉదయం ఎలిజబెత్‌రాణి, ఆమె భర్త టెహరాన్‌కు వెళ్లారు. విమానాశ్రయంలో వీడ్కోలిచ్చుటకు దాదాపు 5,000 మంది చేరారు.

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, ప్రధాని నెహ్రూ, మంత్రులు శాసనసభ సభ్యులు, రాయబారులు, శ్రీమతి ఇందిరాగాంధి, ఇతర పెక్కుమంది భారతీయులు, ఆంగ్లేయులు విమానాశ్రయంలో వారికి వీడ్కోలిచ్చారు.

రాణి రాయల్ బ్రిటానియాలో ఎక్కుటతోనే 21 ఫిరంగులు ప్రేల్చి వందనం సమర్పించబడింది.

చక్కని సూర్యరశ్మిలో రాణివీడుకొలుకు వెళ్ళు విమానం మెరియుచుండగా అచట మూగిన ప్రజా సమూహంతో చేతులు వూపుతూ వీడ్కోలు తెలిపారు. అంతకుముందు డా॥ ప్రసాదుతో కలిసి రాణి విమానాశ్రయంలోకి వచ్చి రావడంతోనే మూడు సేనలకు సంబంధించిన భటులు, 150 మంది సమర్పించిన వందనం స్వీకరించింది. 35 గురు గూర్ఖాలతో కూడిన బ్యాండ్‌చే బ్రిటన్, భారత జాతీయ గీతాలు అలాపింపబడినవి. ఆ తర్వాత రాణి ప్రముఖులు ఆసీనులైయున్న స్థలానికి వెళ్ళగానే జయజయ ధ్వానాలు మిన్నుముట్టాయి రాణి రాష్ట్రపతి ప్రధాని, తదితర మంత్రులతో సెలవు పుచ్చుకొన్నది రాష్ట్రపతితో చేయి కలుపుతూ "నా యీ యాత్ర) వినితగ్గిమైకరది. నేనెప్పుడూ యీ అనుభవాన్ని మరవలేను" అన్నది ఎలిజబెత్ రాణి.

రాణి ప్రయాణించు విమానం పాలం విమానాశ్రయం నుండి 10.35 గంటలకు బయలుదేరి టెహరాన్ వెళ్ళింది.

ఎలిజబెత్ భారతదేశములో నున్న యీ25 రోజులలో జైపూర్, ఆగ్రా, ఉదయపూర్, బొంబాయి, బనారస్, అహమదాబాదు, దుర్గాపూర్, కలకత్తా, మద్రాసులను దర్శించింది. మధ్య ఆమె పాకిస్తాన్, నేపాల్ దేశాలకు కూడ వెళ్ళి వచ్చింది.

రాణి వెళ్ళిన తోడనే విలేఖరులతో ముచ్చటిస్తూ ఆమె రాక మనకెంతో సంతోషం కలిగించిందని, ఆమె కూడా సంతోషపడి యుంటుందని శ్రీ నెహ్రూ అన్నారు.

మంత్రి శ్రీ పళ్ళంరాజు రాజీనామా

గవర్నర్‌చే ఆమోదం

హైదరాబాద్, మార్చి 2

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ మంత్రి శ్రీ పళ్ళంరాజు రాజీనామాను గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేటి మధ్యాహ్నం అంగీకరించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులుగ ఎన్నుకో బడినందున శ్రీ పళ్ళంరాజు మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు. ఆంధ్ర కాంగ్రెస్ పార్టీలోనున్న రెండువర్గాలవారికి సమ్మతమైన వ్యక్తిగా శ్రీ పళ్ళంరాజును గత డిసెంబర్‌లో అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకొనుట జరిగింది.

శ్రీ పళ్ళంరాజు రాజీనామాతో మంత్రి మండలి సంఖ్య 12 కు తగ్గింది. శ్రీ ఎన్. సంజీవరెడ్డి అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్ష స్థానమును స్వీకరించుట వలన గత సంవత్సరం జనవరి 11 న శ్రీ డి. సంజీవయ్య ముఖ్యమంత్రిగా నిర్ణయింపబడినారు అప్పటి మంత్రి మండలి సంఖ్య 14, కాని గత జూన్ మాసంలో ప్రదేశ్ ఎన్నికల వివాద కారణంగా శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి రాజీనామా చేశారు. ప్రస్తుతం శ్రీ పళ్ళంరాజు రాజీనామా అంగీకరింప బడుటవలన వీరిద్దరి స్థానాల్లో ఖాళీ లేర్పడినట్లే.

...—

శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఉత్సవాలు

మేడ్చల్‌లోని పురాతన దేవాలయంలో

మేడ్చల్, మార్చి 2

ఎనిమిది వందల యేండ్లనాడు యిక్కడ నిర్మించబడ్డ శ్రీ రామలింగేశ్వర స్వామివారి దేవాలయంలో యేటాజరిగే ఉత్సవాలు గత నెల 19 నుంచి 24 వరకు మహా వైభవంగా నిర్వహించబడ్డాయి (కాకతీయ రాజవంశాలు భక్తితో అర్పించిన దేవాలయంలో యిది ఒకటిగా పేర్కొనబడుచున్నది.

ఆఖరురోజున జరిగిన రాత్రుత్సవంలో పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది గ్రామీణులు పాల్గొన్నారు. గతసంవత్సరం ఆలయంలో ప్రవేశించి, దేవుని దర్శించిన హరిజనులు యిప్పుడు ఉత్సాహంగా పాల్గొన్నారు.



మార్చి 1వ తేదీన రు. 10 రు.5 విలువగల జి. మరియు ఎ. ఇ. వరుసల ప్రియిజ్ బాండుల మూడవ త్రయిమాసిక డ్రా జూబ్లీహాలు (హైదరాబాద్)లో జరిగింది.

నరసంపేట ప్రాంత కొండజాతుల గ్రామాలలో ప్రగతి

కేంద్ర సంక్షేమశాఖ కమిషనర్‌చే పరిశీలన

వరంగల్, మార్చి 2

కేంద్ర ప్రభుత్వ కొండ జాతుల సంక్షేమశాఖ అసిస్టెంట్ కమిషనర్ నరసంపేటకు చెందిన జహుశాఖ్ సాధక పథకం అమలు జరుగుతున్న ప్రాంతాలలో గత నెల 23, 24 తేదీలలో పర్యటించి కొండ తెగలు నివసిస్తున్న గ్రామాలను సందర్శించారు అక్కడ నిర్వహించబడుతున్న (సంక్షేమమునకు చెందిన) పథకాల తీరును జరిగిన అభివృద్ధిని గమనించి ఆయన సంతృప్తిని వెల్లడించారు.

ఈ ప్రాంతాలలో కొండ జాతుల వారు తలదాచుకోడానికి వీలుగా వంద రూపాయల ఖర్చుతో పూరిండ్లు నిర్మించ బడుచున్నవి. రోడ్లు, పాఠశాల భవనం త్రాగేనీరుకు నూతులు, మొదలైన వాటి నిర్మాణపు పనులు త్వరలో పూర్తిచేయడానికి చురుకుగా సాగించబడుచున్నవి.

కొండ తెగల సంక్షేమశాఖ అసిస్టెంట్ కమిషనర్ పర్యటనలో నరసంపేటలోని ప్రాజెక్టు నిర్వహణాధికారి వెంట వున్నారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు మార్చి 2

ప్రారంభం	33-91
ముగింపు	32-07

న్యూసైన్స్ కాలేజీ మరియు నృపతుంగ మల్టీ-పర్పస్ ఉన్నత పాఠశాల భవనముల సహాయార్థము.

కుమారి వైజయంతిమాల చే

భరతనాట్య ప్రదర్శనము

భరత నాట్యములో అంతర్జాతీయ ఖ్యాతిగాంచి యున్నది.

5-3-1961 ఆదివారం

లేడీ హైదరీ క్లబ్- హైదరాబాద్

ప్రవేశ రుసుములు:- రు. 100/- 50/- 25/- 15/- 10/- 5/-

టికెట్లు లభించు ప్రదేశములు:-

(1) తాజ్‌మహల్ హోటల్-సికింద్రాబాద్, ఆబిడ్‌రోడ్, సుల్తాన్ బజార్-హైదరాబాద్.
(2) నియోమైసూర్ కేఫ్, స్టేషన్‌రోడ్, నాంపల్లి-హైదరాబాద్.
(3) న్యూ సైన్స్ కాలేజీ, నారాయణగూడ-హైదరాబాద్.
(4) నృపతుంగ హైస్కూల్, లింగంపల్లి-హైదరాబాద్.

నేడు 3-30 నుండి గొప్ప విడుదల

కమల్ అమ్రోహిస్

దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి

తా॥ మీనాకుమారి, రాజ్‌కుమార్, ఓంప్రకాష్.
సంగీతం: శంకర్ జైకిషన్.

సుభాష్ టాకీస్- ముషీరాబాద్

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

మహత్తర కథావస్తువు!

శ్రీరామ మోహన్ ప్రొడక్షన్స్ సాంఘిక చిత్రం

పచ్చని సంసారం

(తెలుగు)

తా॥ అంజలీదేవి, జెమినీగణేశన్, కమలాలక్ష్మణ్, నాగయ్య.

త దుపరి మార్పు:

ప్రభాత్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్- వరంగల్

డిస్ట్రిబ్యూటర్స్: అన్నపూర్ణా పిక్చర్స్, సికింద్రాబాద్.

తాజ్ పవర్ లూమ్స్

* బలిష్టమైన అత్యాధునాతన పద్ధతులలో తయారు చేయబడినవి.
* పెద్ద పెద్ద టెక్స్‌టైల్ మిల్లులలో ఉపయోగించు మగ్గములకంటె శ్రేష్ఠమైనవి.
* చేనేత పనివారలచే మెప్పుపొందు చున్నవి.
* సరసమైన ధరలు:

వివరములకు:-

తాజ్ టెక్స్‌టైల్స్

ఇంజనీర్స్ అండ్ ఫౌండర్స్

ఆఫీసు:- 5, పార్కర్ ఛాంబర్స్, ఖాండియవీధి, బొంబాయి-8.
వర్క్‌షాప్:- శుక్లాజీ వీధి, జైరాజ్‌భాయ్ లేన్, బొంబాయి-8.
(Saba)

సెంట్రల్ రైల్వే టెండరు నోటీసు

5-4-1961 నాడు పగలు 3 గంటల వరకు ఈ దిగువ బోటర్ ఏజెన్సీల నిర్వహణకై చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే బొంబాయి వి టి సీల్డు టెండర్ల స్వీకరింప గలరు.

బోట్ ఏజెన్సీ	సర్వింగ్ స్టేషన్	దిగువ ట్రాఫిక్‌కై బోట్ ఏజెన్సీ ఏర్పాటు బడగలదు
సిద్దిపేట	జనగామ	గూడ్స్
మెదక్	అక్కన్నపేట	గూడ్స్
జగిత్యాల	పెద్దపల్లి	గూడ్స్
దెగ్లూర్	నాందేడ్	గూడ్స్
సిరిపల్లి	కామారెడ్డి	గూడ్స్
కరీంనగర్	వరంగల్	గూడ్స్, పార్శిళ్ళు

సెట్టుకు రు. 2 చొప్పున చెల్లించి (ఈ మొత్తము వాపస్ ఇవ్వబడదు) డివిజనల్ సూపరింటెండెంటు (కమర్షియల్) కార్యాలయం సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌నుండి 31-3-1961 పగలు 3 గంటలలోగా ఏ మరతులపై టెండర్లు పరిశీలింపబడగలవో అట్టి నిర్ణీత ఫారము మరియు టెండరు ఆమోదింపబడిన తర్వాత చేసుకొనబడు అగ్రిమెంట్ ఫారము లభించగలదు.

7-4-1961 పగలు 9-30 నిముషాలకు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ ఆఫీసు సెంట్రల్ రైల్వే బొంబాయి వి. టి. లో టెండర్లు విప్పబడ గలవు. ఈ సందర్భమున హాజరు కాదలచిన టెండర్లు గాని వారి ప్రతినిధులుకాని ఆహ్వానింప బడుతారు.

'టాగూర్ గ్రంథాలేనాటికైనా సజీవములే'

ఒంగోలు రోటరీ క్లబ్బులో శ్రీ ఆచంట జానకిరామ్ ప్రసంగం

ఒంగోలు, మార్చి 2

"రవీంద్రనాథ టాగూరు రచించిన గ్రంథములన్నీ యేనాటికైనా సజీవములే, అవి దేశమునకు ఎంతో సేవచేస్తున్నాయి" అని టాగూరు జయంత్యుత్సవముల సందర్భములో ప్రత్యేక అధికారిగా నియమింపబడిన శ్రీ ఆచంట జానకిరాం, ఒంగోలు రోటరీ క్లబ్బు ఆధ్వర్యమున యేర్పాటు చేయబడిన సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ సమావేశమునకు రోటరీ అధ్యక్షులు శ్రీ యస్. సుందరరాజారావు అధ్యక్షత వహించిరి. స్థానిక కళాశాల అధ్యాపకులు శ్రీ తల్లావఝుల కృతివాసశిష్టులు, శ్రీ జానకిరాంగారిని సభకులకు పరిచయం చేశారు.

కార్యదర్శి శ్రీ నాయని పార్థసారథి వందన సమర్పణ గావించారు. (మా. వి.)

శ్రీ రాజేశ్వర్ దయాళ్ స్థానే స్పినెల్లి

త్వరలో నియమింపబడనున్నట్లు వార్త

లియోపాల్డువిల్లి, మార్చి 2

కాంగో యందలి అంతర్జాతీయ సమితి ప్రత్యేకప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాళ్ స్థానే త్వరలో ఇటలీకి చెందిన సిగ్నర్ పియర్ పాస్కేల్ స్పినెల్లి నియమింపబడ నున్నట్లు నిన్న ఇచట విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది

అంతర్జాతీయ సమితి యూరపు కార్యాలయ డైరెక్టరుగా ప్రస్తుతము పనిచేయుచున్న స్పినెల్లి మధ్యప్రాచ్యమున సమితి ప్రధాన కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధిగా కూడ వ్యవహరించుచున్నాడు.

శ్రీ రాజేశ్వర్ దయాళ్ లుముంబా అనుయాయులనుబలపరచుచున్నాడనే నెపంతో అతనిని ఉపసంహరించాలని లియోపాల్డువిల్లి అధికారులుతరుచుగా కోరుచుండేవారు. ప్రసిడెంటు కసవుబు శ్రీ దయాళ్‌తో కలియుటకు కూడ నిరాకరించాడు. అందువలన పైమార్పు చేయబడుచున్నట్లుతెలియుచున్నది.

కేంద్రం ప్రతిపాదించిన అధిక పన్నులు

శ్రీ రాజగోపాలాచారి విమర్శ

బొంబాయి, మార్చి 2

కేంద్ర అర్థిక మంత్రిత్వముచే ప్రతిపాదింపబడిన అధిక పన్నులు గత సంవత్సరము కన్నా పేదప్రజల జీవితాలను మరీ కష్టమయము చేస్తాయని స్వతంత్రపార్టీ వ్యవస్థాపకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నిన్న ఇచట అన్నారు.

మహారాష్ట్ర వాణిజ్యమండలి యేర్పాటు చేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ కాంగ్రెసు ప్రభుత్వము అనుసరిస్తున్న దివాలా పద్ధతివలన దేశము అధిక పన్నుల భారాన్ని మోయుటో లేక హెచ్చు నోట్లను ప్రభుత్వం ముద్రించునట్లు చేయుటో జరుగుచున్నది. ఈరెండు విధానాలవలన కూడ జీవిత పరిమాణము పెరుగుతుంది తత్కారణముగా వేతనాలు అధిక మౌతాయి. దానివల్ల మళ్ళీ జీవన వ్యయము పెరుగుతుందని అన్నారు.

"శక్తికిమించి అప్పు చేసి ఖర్చు చేయుటకన్నా తెలివిమాలిన పని ఇంకొకటి లేదు. ప్రభుత్వము అదేచేయుచున్నది" అన్నారు శ్రీ రాజగోపాలాచారి.

రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు ఫైనాన్సు కార్పొరేషన్లు

న్యూఢిల్లీ, మార్చి 2

రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కార్పొరేషన్లు లేక వాటివంటి ఏజన్సీలను ప్రయివేటు రవాణా ఆపరేటర్లకు ఋణ సౌకర్యాలు కల్పించు నిమిత్తము నెలకొలుపు పథక మొకటి రవాణా, కమ్యూనికేషన్ల మంత్రిత్వముచే సిద్ధము చేయబడుచున్నది.

రాష్ట్ర రవాణా కమీషనర్లు, కంట్రోలర్లు యీ మధ్య సమావేశమై చేసిన సూచనల నాధారముగా తీసుకొని పథకము సిద్ధము చేయబడుచున్నట్లు నిన్న లోకసభలో శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు సమాధానమిస్తూ రవాణామంత్రి శ్రీ రాజ్‌బహద్దర్ తెలిపారు.

తెల్లపులుల ఎగుమతి

భారతదేశమునుండి తెల్లపులులను ఎగుమతి చేయుట పూర్తిగా ఆపివేయబడిందని వ్యవసాయమంత్రి డా॥ పి. ఎస్. దేశ్‌ముఖ్ శ్రీ పి. కె. దేవ్‌కు నిన్న లోకసభలో తెలిపారు. ఈజాతి నభివృద్ధి చేయుటకు ఢిల్లీ జంతు ప్రదర్శనశాలకు కొన్ని పులులను లభ్యం చేయుటకై ప్రభుత్వ రేవా మహారాజుతో సంప్రదింపులు జరిపినట్లుకూడ మంత్రి తెలిపారు.

శార్వరి సం॥ ఫాల్గుణ బ॥ పాడ్యమి
భా. 8-46 పూర్వ వ 11-18
రా.వ. 7-6 ము: 8-50 వరకు
(శాలివాహన శకము: 12-12-1882)
3-3-1961 శుక్రవారము

శార్వరి సం॥ ఫాల్గుణ బ॥ విదియ
భా. 10-2 ఉ.పూ. 11-13
రా.వ. 10-12 మ॥ 11-54 వరకు
(శాలివాహన శకము: 18-12-1882)
4-3-1961 శనివారము

"ఒప్పని గుణములఁ బరఁగెడు నిప్పురుషాధములలోన నెల్ల గృతఘ్నుం
డొప్పఁడు గడు నిట్లగుటం
జెప్పెదు నితిహాస మొకటి సెప్పెద నధిపా."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

3 మార్చి 1961

శుక్రవారము

ఆంధ్ర దేశ చరిత్ర

పత్రికలలో ప్రకటితమైన ఒక వార్త ప్రకారము రాజమహేంద్రవరము లోని ఆంధ్రదేశీయైతిహాసికపరిశోధకమండలి పక్షాన ఆంధ్రదేశ చరిత్ర ఐదు సంపుటాలలో వెలువడగలదని తెలియుచున్నది. ఇంగ్లీషులోను, తెలుగులోను యీ సంపుటాలు ప్రచురితము కాగలవని కూడ తెలియుచున్నది. ఈ వార్త మిక్కిలి సంతోషకరమైనది. ఈ సంపుటాలు సత్వరముగా వెలువడ గలవని ఆశించుచున్నాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పరిశోధనమండలికి యిందుకొరకుఆర్థిక సహకారము లభింపజేయుట ముదావహమైన విషయము. ఆంధ్రదేశ చరిత్ర రచన జరిగి, ప్రకటితమగుటలో యిప్పటికే చాల ఆలస్యమైనది. పరిశోధన మండలివంటి బాధ్యతగల సంస్థ యీపనికి పూనుకొనుట ప్రశంసనీయము.పరిశోధనమండలిపక్షాన వెలువడనున్న యీ సంపుటాలు ప్రామాణికముగా నుండవలసి యుండును.

ఆంధ్రదేశచరిత్ర రచనకృషికి యిప్పటివరకు కొన్ని ప్రయత్నాలు జరిగినవి. సుమారొక అర్థశతాబ్దము క్రిందనే, ఆంధ్రదేశ చరితనుగూర్చి పరిశోధనలు ప్రారంభమైనవి. ఇందుకు కావలసిన శాసనాలు, నాణెములు మొదలైన సామగ్రిని సేకరించుటకు కొన్ని ప్రయత్నాలు జరిగినవి. ఈ ప్రయత్నాలు కొంత ఫలించినవి గూడ. ఈ ప్రయత్నాల ఫలితముగా ఆంధ్ర దేశ చరిత్రలోని అజ్ఞాతమైన విషయాలు కొన్ని తెలుసుకొనుటకు అవకాశము లభించినది. అయినప్పటికిని యింకనుమనకులభ్యము కాని సామగ్రి కూడ తగినంత గలదని కొందరు చరిత్ర పరిశోధకుల అభిప్రాయమై యున్నది. ఇటీవల లక్ష్మణరాయ పరిశోధక మండలి భారత ప్రభుత్వ ఆర్థిక సహకారముతో తెలంగాణ శాసనాల సంపుటమొకటి ప్రచురించినది. ఈ సంపుటము తెలుగుదేశ చరితలోని కొన్ని విషయాలను తెలుసుకొనుటకు ఉపయుక్తముగా నున్నది. మన దేశములో విశేషించి, తెలంగాణ ప్రాంతములో చరిత్రకు ఉపయుక్తమై సేకరించవలసిన సాధన సామగ్రి యింకను కలదని విజ్ఞుల అభిప్రాయమై యున్నది. కొన్ని సంవత్సరాల క్రింద అనగా ఆంధ్రప్రదేశ్ యేర్పాటు కాక పూర్వము అప్పటి హైదరాబాదు ప్రభుత్వఆర్కియాలజీశాఖపక్షాన కొన్ని శాసనాల సంపుటాలు ప్రకటించుటకు నిశ్చయించినట్లు మాకు నమ్మకముగా తెలిసినది' ఇందులో యిప్పటివరకు ప్రకటితము కాని శాసనాలు గూడ నున్నవని వినినాము. లక్ష్మణరాయ పరిశోధక మండలి వారి వద్దనున్న విలువగల శాసనాలను కొన్ని ఆ సందర్భములో ఆర్కియాలజీ శాఖకు యిచ్చుట జరిగినదని గూడ వినినాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యేర్పాటు జరిగిన తరువాత యీ శాసనాలు ప్రకటించ వలెనను నిర్ణయములో మార్పు యేమియును రాలేదని కూడ మాకు విశ్వసనీయముగా తెలిసినది. కాని యేకారణమువలననో యీ శాసనాలు ప్రకటితము కాలేదు. ఆర్కియాలజీశాఖ సేకరించిన శాసనాలు యేమైనవి? ఆర్కియాలజీశాఖ యీ విషయములో ఆలస్యము యెందుకు జేయుచున్నది? లక్ష్మణ రాయ పరిశోధకమండలి అత్యధికవ్యయ ప్రయాసలతో సంపాదించి యిచ్చిన శాసనాలు యెక్కడ నున్నవి? మొదలైన ప్రశ్నలు ఉత్పన్నమగుచున్నవి. ఆర్కియాలజీ శాఖ యీ విషయమై వివరాలను తెలియజేయుచు ఒక ప్రకటన గావించుట బాగుండగలదు. రాజమండ్రిలోని పరిశోధక మండలి వారు ప్రకటించనున్న చరిత సంపుటాలకు యీ శాసనాలను ఉపయోగించుకొనుట జరిగినదో లేదో తెలియదు.

ఆంధ్రుల చరిత్రరచన ప్రయత్నము అర్థశతాబ్దము క్రిందనే ప్రారంభమై యుండెను. కీర్తిశేషులైన కొమర్రాజు లక్ష్మణరావు గారు యీ విషయమై విలువగల కృషి గావించినారు. వారు సంపాదకులుగా నుండిన విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి పక్షాన కీర్తిశేషులైన చిలుకూరి వీరభద్రరావు గారి ఆంధ్రుల చరిత్ర సంపుటాలు ప్రకటితమై యుండెను. ఈ మార్గములో పరిశోధకులు చాలమంది కృషి గావించి అనేక విషయాలను తెలుసుకొని ప్రకటించి యున్నారు. శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మ గారు చేసిన కృషి అపారమైనది. ఆంధ్ర విశ్వవిద్యాలయముపక్షాన వారి రెడ్డిరాజుల చరిత్ర ప్రకటిత మైనది. అంతే కాదు, శ్రీ కర్మ గారు ఆంధ్రదేశ చరితను సంగ్రహముగా కొన్ని ఉపన్యాసాల ద్వారా వివరించి యున్నారు. పుస్తక రూపముగా ప్రకటితమైన ఆ ఉపన్యాసాలలో ఆంధ్రదేశ చరిత్రకు సరియైన రూపకల్పన గావించబడినది. డాక్టర్ నెలటూరివేంకట రమణయ్య గారు విజయనగర రాజులను గూర్చి చేసిన పరిశోధనలను యీసందర్భమున ప్రత్యేకముగా ప్రస్తావించ వలసి యుండును. ఆంధ్రదేశ చరిత్రలోని కొన్ని యుగాలకు సంబంధించిన అనేక విషయాలను డాక్టర్ వేంకట రమణయ్యగారు పరిశోధించిప్రకటించియున్నారు. కీర్తిశేషులైనసురవరము ప్రతాపరెడ్డి గారు ఆంధ్రదేశ చరితకు అవసరమైన సామగ్రిని కొంత పరిశోధించి ప్రకటించి యున్నారు. ఆంధ్రదేశ చరిత్ర రచన సందర్భములో యీ కృషి నంతయును ఉపయోగించుకొనవలసి యుండును. రాజమండ్రిలోని పరిశోధక మండలి స్వయముగా శాతవాహన సంచిక, చాళుక్య సంచిక, కాకతీయ సంచిక మొదలైన గ్రంథాలను ప్రకటించి యెన్నియో క్రొత్త విషయాలను వెలుగులోనికి తీసికొని వచ్చినది. ఆంధ్రదేశ చరిత్ర సమగ్రముగా ప్రామాణికముగా సాధ్యమైనంత త్వరలో ప్రకటితము కాగలదని విశ్వసించుచున్నాము.

భారత దేశాన్ని గురించి కొన్ని భావాలు స్ఫుటంగా మనస్సులో నిలచాయి

వీడ్కోలు ప్రసంగంలో రాణిఎలిజబెత్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 1

"రేపు నాభర్త, నేనుభారత దేశం విడిచి వెళ్ళిపోతున్నాము. మేమిక్కడ ఉండగా ఎంతో దయతోను,శ్రద్ధతోను మమ్మల్ని కనిపెట్టుకుని ఉంటూ వచ్చిన వారిలో అనేక మందికి నేను ఇదివరకే వీడ్కోలు చెప్పాను. మీరు మాకిచ్చిన అద్భుతమైన స్వాగత సన్మానాలకు రేడియో ద్వారా భారతప్రజకు కృతజ్ఞత తెలుప గోరుతున్నాను" అని నిన్న ఆకాశవాణి ద్వారా వీడ్కోలు ప్రసంగం చేస్తూ రాణి ఎలిజబెత్ అన్నారు.

భారతదేశానికి వచ్చేమహాభాగ్యం తనకు ఎప్పటికో అప్పటికికలగకపోదని మొదట్నుంచీ ఆశఉండిందని, తన ఈ అద్భుతావహమైన పర్యటక ముగింపునకురాబోతున్నతరుణంలో,మనస్సులో శాశ్వతముగా హత్తుకుపోగల విషయాలన్నింటిని స్మరించుకొనుట జరిగిందని అన్నారు.

చూసిన స్థలాలు, సంఘటనలు, ప్రజలగురించి,తనభర్తకు,తనకుమనస్సులో స్ఫుటంగా కొన్ని భావాలు ముద్రితమయి పోయాయని, ఈ భావాలు సదా మెదులుతూనే ఉంటాయని, గత కొలది సంవత్సరాలలో భారత దేశంలో నిర్మితమయిన ఆధునిక మహాభవనాలలో కొన్నిటిని-ఉదాహరణకు ఇక్కడ ఢిల్లీలో వున్న ఇండియన్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్ భవనం, బెంగాల్, మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలోని గొప్పగొప్ప పారిశ్రామిక యంత్రాగారాలు ఇవన్నీ మాకు చిరస్మరణీయం కాగలవని భారతదేశపు సుప్రసిద్ధ ప్రాచీన భవనాలలో చాలావాటిని బొమ్మలలోను, ఫొటోలలోను ఇదివరకే చూసివున్నామని, అధికతరమైనఆసక్తితో, ఉత్సాహంతో వాటిని ప్రత్యక్షముగా ఇప్పుడు చూశామని, విమానంలోనుంచి తిలకించినహిమాలయాలూ, మధ్య భారత దేశపు మైదానాలూ, దక్షిణదేశపు పర్వతాలు ఇత్యాది దృశ్యాల వైవిధ్య భారతమ్యాలు ముగ్ధపరచాయని ఎలిజబెత్ తెలిపింది.

"వివిధానేకము, చిత్రవిచిత్రమూ అయిన అనేక సంఘటనలు జరిగాయి. మేము వెళ్లిన చోటల్లా అధిక సంఖ్యలో జనబాహుళ్యం మాకిచ్చిన స్వాగతానికి మేము చకితులమయినాము. ఆ రోజు ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవం నాడు జానపద నృత్యాలతో పాటు జరిగిన సైనిక విన్యాసాలు గమనించినప్పుడు వైవిధ్యంలోఏకత్వంసాధించిన భారతజాతిని మాకు కళ్ళకు కట్టినట్లు కన్పించింది. గ్రామీణ ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా కన్పించిన పల్లీయులు, అహమ్మదాబాదులోని గుడ్డలమిల్లు కార్మికులు, కలకత్తా,మద్రాసు, బొంబాయి నగరాలలో స్నేహసౌహార్దాలు వెల్లివిరిసిన స్వాగత ప్రదర్శనలూ మమ్ము ఆనంద పరిచాయి. ఇలాంటివే ఇతర సందర్భాలన్నింటినీ ఇప్పుడు పేర్కొనడం సాధ్యం కాదు ఇదంతా మాకు ఎంతఆనందం, సంతోషం కలిగించాయో మాత్రం చెప్పగోరుతున్నాను" అని ఎలిజబెత్‌రాణి సంతృప్తి వెల్లడించింది.

"నేనిదేశంలో కన్నటువంటి,అనుభవించినటువంటి విషయాలనుగురించి వెంటనే స్ఫుటమైన అభిప్రాయాలనురూపొందించుకోలేను.సరియైనఅభిప్రాయాలు ఏర్పాటు చేసుకోడానికి ఇంతటి బృహత్తరమైన దేశంలో 28 రోజుల పర్యటన చాలదని నాకు తెలుసు. అయితేఒకటిమాత్రం స్పష్టం. ప్రజాస్వామిక వ్యవస్థలో మేలుతరమూ, సుసంపన్నమూ, సుఖదమూ అయిన జీవితాన్ని ప్రతి పౌరునకూ కల్పించడానికి యీ జాతి తన్నుతాను అంకితం చేసుకొన్నదను విషయాన్ని ఎవరయినా వెంటనే గుర్తించగలుగుతారు. అయితే ఇదిచాలా క్లిష్టమయిన బ్రహ్మాండమయిన కర్తవ్యం ప్రతివ్యక్తి సర్వశక్తులా పాటుపడడానికి, అవసరమయితే లక్ష్యసాధనకు ఆత్మత్యాగంచెయ్యడానికిసన్నద్ధుడయినప్పుడే యీ కర్తవ్యం నెరవేరుతుంది. వ్యక్తిగతదృక్పథాలుపూర్వచరిత్రలూ ఎంత విభిన్నమైన భారత దేశములో ఒక గాఢమైన సంకల్ప సమైక్యతా, సమష్టికృషీ కానవస్తున్నాయి. ప్రవచములో విస్తారంగా పర్యటించి ఎందరో ప్రజలను స్వయంగా చూచిన నావంటి వ్యక్తికూడా యీ దేశంలో జరుగుతున్న కృషీ, ఇక్కడసాధించిన విజయాలూ అద్భుతావహములని అనిపించక మానదు. మీరు త్వరితముగా పురోగమించాలనీ సంపూర్ణ విజయాన్ని చేపట్టాలనీ, నాతోపాటు బ్రిటిష్ ప్రజలంతా హృదయ పూర్వకముగా ఆకాంక్షిస్తున్నాము" అంది ఎలిజబెత్ మహారాణి.

భారత యువజనులలో కొత్త విషయాలు తెలుసుకోవాలనే కుతూహలం, విజయాలుసాధించాలనే ఆకాంక్ష చూసి ముగ్ధురాలినయ్యానని,ప్రపంచమంతటా, తక్కువ అదృష్టవంతులైన వారికి ఎంతో చేయవలసి వుందని, ఇకముందు ప్రతిదేశములోనూ యువతరంవారిపైనే గురుతర బాధ్యతలు పడనున్నాయని అంటూ ఆంగ్లదేశంలో నివాసం ఏర్పరచుకోవడానికో లేదా చదువుకోవడానికో వచ్చేవారికి భారతదేశాన్నిగురించి వారికిబోధించేవారికి స్వాగతం ఆమెచెప్పింది. అన్నికామన్ వెల్తు యువజనుల మధ్య పరస్పరం లాభదాయకమైన, ప్రపంచశ్రేయోదాయకమైన ప్రగాఢ మైత్రి మరింత విస్తృత ప్రాతిపదికపై నెలకొనాలని ఎలిజబెత్ కాంక్షించింది.

"మా పర్యటనలో మాపట్ల ఎంతో దయనూ, ఆదరాన్నీ చూపిన ప్రతి ఒక్కరికీ స్వయంగా ధన్యవాదాలు చెప్పగలిగితే బాగుండేది. మాకంత గొప్ప ఆతిథ్యమిచ్చిన దయార్ద్రహృదయుడు, రాష్ట్రపతికినాధన్యవాదాలు. స్వల్పకాలంలో మీదేశములో చాలా భాగం దర్శించగలిగే టట్లుచేసిన ప్రధానమంత్రికీ, భారతప్రభుత్వానికి నా ధన్యవాదాలు. ఎంతో జాగ్రత్తగా పర్యటన కార్యక్రమం రూపొందించి. నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా నా ధన్యవాదాలు. మాకయి అనేక విధాల కష్టపడిన విమానయాన సంస్థలూ, రైల్వేలూ, తంతి, తపాలా నిర్వహణ సంస్థలూ, రక్షణ దళాలూ, పోలీసుశాఖల సిబ్బందికి ప్రత్యేకంగా మా కృతజ్ఞత వ్యక్తపరుస్తున్నాం"అని అంది ఎలిజబెత్.

వీటన్నింటినీ మించి సర్వ భారత ప్రజకూ తమ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈపర్యటనలో భారతీయులు. మాకిచ్చిన ఘనస్వాగతం భారత, బ్రిటన్ దేశాల మధ్య కొత్త సంబంధాలను నెలకొల్పిందని, ఉభయదేశాల ప్రజల మధ్య చిరకాలం నిలిచే స్నేహానుబంధాల ఏర్పాటుకు దోహదకారి అయిందని, 1947లో ఏర్పడిన కొత్త కామన్ వెల్తుకు ప్రజల సదాకాంక్షే ఆధారభూతమని ఋజువయిందని; మానవాళి శాంతి సౌభాగ్యాల సాధనకు అది కృషిచేస్తుందని ఎలిజబెత్ తెలిపింది.

భారతీయులు చూపిన దయకూ, ఆతిథ్యానికి ఆమెపక్షాన, భర్తపక్షాన హృదయ పూర్వకమయినధన్యవాదాలర్పిస్తూ భవిష్యత్తులో భారతీయులకు శ్రేయస్సౌభాగ్యాలను సాధించాలని ఎలిజబెత్ కోరింది. —

దేవాలయమునకై రు. 10,000

మంచిర్యాలప్రముఖులచేవిరాళం

మంచిర్యాల, మార్చి 2

రెండు సంవత్సరముల క్రితం మంచిర్యాల పుర ప్రముఖులు లక్ష రూపాయలతో శ్రీ విశ్వనాథదేవాలయము నిర్మించుటకు నిశ్చయించుకొని సుమారు 42వేలు వసూలుచేసి పైకప్పువరకు నిర్మించారు. డబ్బులోపమువల్ల కొంతకాలమునుండి నిర్మాణము నిలబడిపోయెను. శ్రీకండె వెంకటయ్యగారు యిదివరలో యిచ్చిన 216 రూపాయలు కాక యీ నెల 22 వ తేదిన రైవ్రపేరేపణోయనునట్లు, తన శక్తికిమించిన విరాళము 1016 రూపాయలు యిచ్చుటతో యితర వర్తకులుకూడా ముందుకువచ్చి తలో కరు 1100 రూపాయల చొప్పున 10000 రూపాయలు వాగ్దానముచేసిరి. శ్రీ కొత్తపుల్లయ్య లింగముగారు 2 ఎకరముల మాగాణి భూమి యిచ్చుటకు వాగ్దానముచేసిరి.

దేవాలయమునకు చెందిన సత్రపు గదులుగాక యితర యిండ్ల కిరాయల ద్వారా నెలకు 100 రూపాయల రాబడి వచ్చుచున్నది.

యాదగిరిలో ఎగ్జిబిషన్

నృసింహస్వామి జాతర సందర్భంలో

నల్లగొండ, మార్చి 2

వ్యవసాయ వస్తు ప్రదర్శనం గత నెల 2 నుంచి 27వరకు యాదగిరిలో శ్రీ లక్ష్మీ నృసింహస్వామివారి ఉత్సవాల సందర్భంలో నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ అల్లయార్ ఖాన్ ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్ర బూదర్ ఎగ్జిబిషన్‌లో ఉంచిన స్టాల్స్‌ను తిలకించారు. దీనిలో రాష్ట్ర ప్రణాళిక అభివృద్ధి సమాచార పౌర సంబంధాల శాఖలకు చెందిన సమాచారం తెలుపు స్టాల్స్‌కూడ యేర్పాటు చేయబడినవి.

—

సమాజాభ్యున్నతి ధ్యేయంగల ఉద్యమం లాంటిది

జిల్లా సమ్మేళనంలో రాష్ట్ర అభివృద్ధి శాఖాధికారి ఉద్ఘాటన

మహబూబ్‌నగర్, మార్చి 2

పంచాయతీ రాజ్యంలో ప్రథమ జిల్లా సమ్మేళనం కార్యక్రమాలను రాష్ట్ర జాయింట్ డెవలప్‌మెంట్ కమీషనర్ శ్రీ కుంబిహారీలాల్ గత నెల 26 న యిక్కడ ప్రారంభించారు. మహబూబ్‌నగర్ జిల్లాకలెక్టర్ ఖ్వాజా మహబూబ్ హుస్సేన్ అధ్యక్షత వహించారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు విధాన పరిషత్సభ్యులు శ్రీ కె. రామచంద్రారెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ కుంబిహారీలాల్ చేసిన ప్రసంగంలో సమాజాభివృద్ధికై చేసే కృషి ఒక మహోద్యమంగా తలుస్తూ దానిని ప్రజాభ్యున్నతికేనని విశ్వసించటం జరుగుచున్నదన్నారు. సదస్సులో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పథకం దృష్ట్యా వ్యవసాయ, సహకార, విద్యకు సంబంధించిన అంశాలను గురించి వర్గములుగాచేరి చర్చలు జరిపారు. చర్చల అనంతరం యీ శాఖాలకు చెందిన కార్యదర్శులు సభ్యులు చేసిన సిఫార్సులను సదస్సులో చదివారు.

కలెక్టర్ ఖ్వాజా మహబూబ్ హుస్సేన్ చేసిన అధ్యక్ష ప్రసంగంలో పంచాయతి రాజ్యంలో వివిధ పథకములు అమలుచేసిన తర్వాత జరిగిన అభివృద్ధిని పేర్కొన్నారు.

.....

మద్యనిషేధము, తిరుపతి దేవస్థానాదాయము

హైదరాబాద్, మార్చి 2

తిరుపతి దేవస్థానము యొక్క ఆదాయము గత సంవత్సరము ఒక కోటి నాలుగు లక్షలని, యీ ఆదాయములో 80 శాతం మత లక్ష్యాల సాధనకు ఉపయోగించ బడునని శ్రీ అన్నారావుగారు దేవస్థానము పక్షాన తెలిపిరి. మత లక్ష్యాల సాధనకు సమాజములో నైతిక స్థాయిని పెంపొందించడమనే అర్థమౌ తుందని మతము దేవస్థాన వ్యవస్థల మూలభూత ఉద్దేశ్యమును కూడ ఇదే. ఈ దృష్టితో గమనించినపుడు పంచమహాపాతకములలో ఒకటగు మద్యపానమును నిర్మూలించుటకు కొంత ప్రయత్నము చేయవలసిన బాధ్యత దేవస్థానముల మీద కలదనుట అప్రస్తుతము కాదు. ఆంధ్రప్రాంతములో మద్యనిషేధ చట్టము అమలునందున్నది. కాబట్టి ప్రభుత్వమును ఏమి అనడానికి వీలులేదు. సంఘములోగల ఈ దురాచారాన్ని యెటుల తొలిగించవలెనను విషయము ప్రజలు, లోకాదీక్షా పరులగు వారి మీదనే ఆధారపడి యుంటుంది. బుద్ధుడు మొదలగు మహాను భావులు యీ దురాచారాన్ని రూపుమాపుటకు యెంతటి పెద్ద ప్రయత్నమునకు పూను కొన్నది వివరించ నవసరము లేదు. ఇతరములగు యెంతటి పెద్ద కార్యములో దేవస్థానమువారు నిర్వహించినను, మద్యపాన నిర్మూలనకు కొంత ప్రయత్నము చేయనిది మత లక్ష్య సాధనకు సమగ్రత చేకూరదనే చెప్పవలసి వచ్చుచున్నది. సమాజశక్తిని సంఘటిత పరిచి, నిష్ఠగలవారి ద్వారా ప్రచారము చేయించవచ్చును. స్త్రీలు, కాలురను యీ దురలవాటు నుంచి తప్పించుటకు, కూటి కొరకు దొంగ సారా చేసేవారిని చేరదీసి వారికి వృత్తి, ఉద్యోగాలిప్పించుటకు, లేక యిధోచితంగా సహాయ పడుటకు యేమి చేయవలెనో ఆలోచించ వచ్చును జిహ్వా రుచిపై నిగ్రహము సంపాదించే యీ విషయములో త్వరగా ఫలితములు రాగలవని ఆశించరాదు. అయినప్పటికి సతతము ప్రజా సంస్థలు, ముఖ్యంగా నైతిక సంస్థలద్వారా ప్రయత్నము జరుగుట అవసరము!" అని శ్రీ డి. కేశవరావు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

విజయవాడ డ్రయినేజి పథకమునకు రు.45.96లక్షలు

మంజూరు చేయబడినట్లు ముఖ్య మంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 2

విజయవాడ నగర అండర్ గ్రౌండ్ డ్రయినేజి పనుల పథకమునకు రు. 45.96 లక్షలు మంజూరు చేయబడినవని. 1956 ఏప్రిల్‌లో మొదటిబ్లాకు, అదే సంవత్సరం నవంబర్‌లో రెండవ బ్లాకు పనులు ప్రారంభించబడినవని, అయితే నగరమునందలి యే భాగములో కూడ పథకం అమలుపరచబడలేదని, నివాస గృహాలకు దగ్గరలో మురుగు నీ్రతాలుండుటకుప్రజలు యిష్టపడకుండుట వల్లనే ఆలస్యం తప్పనిసరి అయిందని నేడు ఆంధ్రప్రదేశ్ శాసన సభ ప్రశ్నోత్తరాల సమయాన ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య శ్రీ విశ్వేశ్వరరావుకు తెలిపారు.

శ్రీ నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ రివిస్ శాలువబడ్డులందు విజయవాడ పురపాలకసంఘంచే త్రవ్వబడిన గొట్టపుబావులనుండి నీటిని వాడుకోరాదని ప్రజారోగ్య శాఖ ఆజ్ఞాపణ తెలిపిందని, గొట్టపు బావులనీటిని పరిశీలించగా అందు మురుగు కలుషితం ఉన్నందున త్రాగుటకు అయోగ్యమని అలా ఆజ్ఞాపించుట జరిగిందని ముఖ్య మంత్రి చెప్పారు.

బంజరుభూముల పట్టాలు

ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి శ్రీ ఎమ్. శంకరయ్యకు సమాధానమిస్తూ 1951 మే మాసాంతము వరకు పట్టాల నిచ్చి లీడ ప్రజలకు బంజరు భూములను ప్రత్యేకించు పనిని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్లు ఆదేశింపబడినారని ఎక్కడైనా పనిభారముంటే అధిక సిబ్బందిని యేర్పాటు చేసి అయినా నిర్ణీత సమయంలో పూర్తి చేయుటకు కోరబడినారని, జిల్లా లందు యీ పని ఎట్లు సాగుచున్నదో తెలుసుకొనుట ప్రభుత్వం ప్రతిపక్షం రోజులకు ఒక నివేదికను తెప్పించుకొనుచున్నదని తెలిపారు.

చంపావతి రోడ్డు వంతెన

విశాఖపట్టణం జిల్లా నెల్లిమర్ల సమీపాన చంపావతినదిపై నున్న రోడ్డు వంతెన పని ఉక్కు లేరింగులు అలభ్యమగుటచే ఆపివేయ బడిందని. యీ వంతెన దానికి అనుబంధ రోడ్డునకు రు. 678 లక్షలు ఖర్చుగునని అంచనా వేయబడిందని, ఇంతవరకు రు.4లక్షలు యీబ్రిడ్జికై వెచ్చింపబడినవని, 1961 డిసెంబర్ మాసాంతమునకు పని అంతయు పూర్తి కాగలదని ఆశింపబడుచున్నదని మంత్రి శ్రీ అల్లూరి శ్రీ ఎమ్. సత్యనారాయణరాజుకు చెప్పారు.

శ్రీ శ్రీరామమూర్తి అడిగిన మరో ప్రశ్నకు శృంగవరపుకోట తాలూకా, గోపాలపల్లి సమీపమున గోస్థని నదిపై వంతెన నిర్మించు ప్రతిపాదన అఖిల భారత రోడ్డు అభివృద్ధి 20 సంవత్సరముల ప్రణాళికలో చేర్చబడిందని, దీనిని రు. 8 లక్షల వ్యయముతో ప్రణాళిక 4 వ దశలో నిర్మిస్తారని మంత్రి ప్రత్యుత్తరించారు.

మెదక్‌లో మధ్యాహ్న భోజన పథకము

పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం 1959-61 లో మెదక్ జిల్లా పటంచెరు బ్లాకునందలి 6 పాఠశాలలందు మాత్రమే ప్రవేశపెట్టబడిందని, కాని 1960-61 లో మెదక్ జిల్లా వివిధ బ్లాకులందు 25 పాఠశాలలు యీ పథకానికై ఎన్నుకోబడినవని ప్రణాళిక, సమాచార మంత్రి శ్రీ పి. వి రాజేశ్వర రావుకు తెలిపారు.

జిల్లా సెలక్షన్ కమిటీలు

"జిల్లా పరిషత్‌లకు అవసరమగు ఉద్యోగులను ఎన్నుకొనునట్టి జిల్లా సెలెక్షన్ కమిటీలందు ఇంకో ఇద్దరు అనధికార సభ్యులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందా?" అని శ్రీ కాళిరెడ్డి ప్రశ్నించగా మంత్రి అవునని సమాధానమిస్తూ జిల్లా సెలక్షన్ కమిటీలందు ఇంకో ఇద్దరు అనధికార సభ్యులు పాల్గొనవలసినారని, సమితుల అధ్యక్షులు, పరిషత్తుల అధ్యక్షులు సెలక్షన్ కమిటీ విస్తృతీకరింపబడాలని సూచించినందున అలా చేయబడిందని చెప్పారు.

పరిశ్రమలచే దాదాపు రు. 12 లక్షల పరిహారం

ద్వితీయ ప్రణాళికా కాలములో (1-

SYLVEX
P.V.C. INSULATED WIRES
వి.ఐ.ఆర్ & సి.టి.ఎస్
సిల్‌వెక్స్ కేబుల్ కంపెనీ
బొంబాయివారిచే తయారు చేయబడినవి.
సోల్ ఏజంట్లు
New India Trading Corporation
Kerawala Building
Lohar Chawl
BOMBAY-2.

చేతివస్తువుల విక్రయం

న్యూఢిల్లీ, మార్చి 2

రాష్ట్ర ప్రభుత్వాల దుకాణములందు చేతివస్తువుల అమ్మకము నధికం చేయుటకు అఖిలభారత చేతి పరిశ్రమల సంఘపు విక్రయ విభాగము పెక్కు సూచనలు చేసింది. ఈసూచనలందు అంతర్ రాష్ట్ర వ్యాపారవిలువ రు. 1 లక్ష వరకు నిర్ణయించాలని, ఎగుమతి విలువకూడ ఒక లక్ష వరకు ఉండాలని తెలుపబడింది.

జరీ, చేతిముద్రి, పెక్కుసైజుల్ చర్మము, బొమ్మలు, సబ్బురాళ్ళు, గాజు అద్దములు, నగలు, గాజులు, ఛందేరి చీరలు తదితర చేతి వస్తువులను మెరుగు పరచుటకుకూడ సూచనలు చేయబడినవి.

సెంట్రల్ రైల్వే
టెండర్ నోటీసు

డివిజనల్ సూపరింటెండెంట్ (కేటరింగ్) సికింద్రాబాద్ కార్యాలయంలో లభించేనిర్ణీతఫారములపై టెండర్లు కోరబడుచున్నవి. స్వయముగా కాని లేక పోస్టుద్వారా కాని సెట్టు ఒక్కంటికి రు. 2 చెల్లించి ఈ టెండరు ఫారముల పొందవచ్చును. గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ డైనింగ్ కార్ సర్విస్ కై సికింద్రాబాద్ వద్ద 1-4-1961 నుండి ప్రారంభమయ్యే మూడునెలల కాలానికిగాను యూనిఫారములు ఉతుకుట ఈ దిగువ నరుకుల సరఫరాకు టెండర్లు కోరబడుచున్నవి.

వివరణ	కంట్రాక్టు విలువ అందాజాగా
1. ముడిసరుకులు (బియ్యము పప్పువగైరా)	రు. 16000/-
2. మాంసాహారములు (గ్రుడ్లు, చేపలు, కోళ్ళు, మాంసము)	రు. 5000/-
3. టిన్నులలో ఆహారము	రు. 2500/-
4. శుద్ధమైన నేయి (ఆగ్ మార్క్‌ది)	రు. 1500/-
5. రొట్టె	రు. 1200/-
6. చార్ కోల్	రు. 8000/-
7. ఉల్లిగడ్డలు, ఆలుగడ్డలు	రు. 1600/-
8. పాలు, పెరుగు	రు. 5000/-
9. శుభ్రమైన వేరుసెనగనూనె	రు. 2750/-
10. శుభ్రమైన వెన్న (నెయ్యికొరకు)	రు. 1200/-

పోస్టుద్వారా టెండర్ ఫారముల పొందదలచిన పూర్తిపేరు అడ్రస్ తోపాటు ఏఏవస్తువులకై ఫారముకావలెనో తెలుపవలెను. శ్యాంపుళ్ళతోపాటు సీల్డుకవర్లలో టెండర్ల బాక్సులో చేయాలి. టెండర్ల స్వీకరించు తుది తేది 15 మార్చి 1961. టెండర్ ఫారములు 14 మార్చి 1961 వరకు పగలు 2 గంటలవరకు మాత్రమే కార్యాలయము పనిచేసే అన్నిరోజులలో ఇవ్వబడుతవి. 15 మార్చి ఉదయం 11 గంటలవరకే ఇవి స్వీకరించబడుతవి. అదే రోజు బుధవారం 11-15 నిముషాలకు విప్పబడుతవి.

అత్యద్భుత వినోదముతో అసమాన నటనా కౌశలము చిత్రించిన రాజ్‌కపూర్. ...స్టేట్స్ మ్యాన్
రాజ్‌కపూర్
జిస్ దేశ్ మే గంగా బహతీ హై
సంగీతం: శంకర్ జైకిషన్.

తా॥ రాజ్‌కపూర్, పద్మిని, ప్రాణ్, చంచల్, లలితాపవార్, రాజ్‌మెహర, సులోచన చటర్జీ, తివారి.
దిల్‌షాద్- హైద్రాబాద్.
ఆటలు: 2-0, 5-45, 9-15
ఉ॥ 11-0 నుండి 1.0 గం॥ మధ్య అడ్వాన్సు బుకింగ్.
మినర్వా- సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-15, 9-30
ఆటల సమయములో అడ్వాన్సుబుకింగ్.
మినర్వాలో నేటి నుండి స్త్రీలకు ప్రత్యేక వసతి కలదు.
మరియు ప్రకాష్ దీపక్ గుల్బర్గా లాతూర్.
లిబర్టీ నాందేడ్.
కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.
డిస్ట్రిబ్యూటర్స్:- దిల్‌షాద్ (ప్రయివేట్) లిమిటెడ్.
(Nima)



తినడానికి భయపడద్దు
హ్యూటెట్స్ మిక్‌శ్చర్
భోజనానంతరం కలిగే కడుపు నొప్పిని పూర్తిగా పోగొడుతుంది
వి.టె. హ్యూటెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/A, నైనియప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు-3



IWT CIH-1122

16 వ సంయుక్త వారం
ఎ. వి. ఎమ్స్
బిందా
(హిందీ)
తా॥ బాలరాజ్‌సహానీ, పద్మిని, జగ్‌దీప్, జేవిడ్, విజయచౌదరి, ఓంప్రకాష్, మినోముంతాజ్.
ప్రభాత్
హైదరాబాద్
శ్రీశాయ్ టాకీస్
బొల్లారం.
3 ఆటలు: 2-45, 6-15, 9-30.
—కర్నాటక్ ఫిల్మ్స్ విడుదల.
[Bahar.]

9 వ సంయుక్త వారము!
ప్రభాత్స్:
ఏక్ ఫూల్-చార్ కాంటే
సంగీతం: శంకర్ జైకిషన్.
తా: సునిల్‌దత్, వహీదారెహమాన్, జానీవాకర్, జేవిడ్, ధుమల్, రషీద్‌ఖాన్.
లిబర్టీ బషీర్‌బాగ్ | ప్రకాష్ మంగళ్‌హాట్ | ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.
(Nima) —శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.



హైద్రాబాదు-ఎ

శనివారం, మార్చి 4

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తిరంజని, 7.00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30బృందగానము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం, 1-00లలిత సంగీత్, 1 30లలిత్‌సంగీత్, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయసంగీత్, 2-10 ఉ-వా, 2-20శాస్త్రీయసంగీత్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 బాలానందం, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి," 7-00 తె-వా, 7-15 కలమ్ - ఇ - షేర్, 7-30 ప్రసంగము (విజయవాడనుండి రిలే), 7-40 ప్రసంగము(హిందీ), 7-50 క్రీడల ఉత్తరాలకు జవాబులు. 8-00 భారత కళ (ప్రసంగము), 8-15 కె. ఎమ్. డొమింగో: వయొలిన్, 8-30 రేడియో వార్తాచిత్రం, 8.40 విరామ సంగీతం, 8-45 నేటి ప్రసంగము, 9-00ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 వయొలిన్, 2-20హైదరాబాద్ ఎ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

3-45 హైదరాబాదు ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాదు ఎ వలె, 7-40 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 7-50 హైదరాబాదు ఎ వలె, 9-15 పండుగ సెలవులు నాటిక, 9-30 హైదరాబాదు ఎ వలె, 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30శుభోదయం, 6-40 భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 సరస్వతుల వెంకటరావు, 7-45 సంగీత శిక్షణ, 8-00ఆం.వా, 8-15 హిం.వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాదునుండి రిలే), 1 00 "వనితావాణి" 1-30 లలిత సంగీతం, 1.50 తె-వా, 2.00 బొమ్మరిల్లు, 2-10 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హిందీసాహిత్య పరిచయం, 7-4 ఫిలింసంగీతం, 8-00 సరస్వతుల వెంకటరావు, 8-30 రేడియో వార్తాచిత్రం (ఢిల్లీనుండి రిలే), 8-40లలిత్‌సంగీతం. 9-00 ఆం.వా, 9-15 నాటిక (హైదరాబాద్‌నుండి రిలే), 9-30 అఖిల భారత సంగీతకార్యక్రమం (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

7 గురు దొంగలకు కఠినశిక్ష

నిజామాబాదు, మార్చి 2

నిజామాబాదు సమీపముననున్న మాణిక్ భండార్ గ్రామములో ఎల్లప్ప ఇంటిలో సెప్టెంబర్ 27,1960న దొంగలముఠా దొరబడి రు.9 వేల విలువగల బంగారు, వెండి నగలు ఎత్తుకొని పారిపోయిరి. పై కేసులో యస్ పి. శ్రీ సి. వి. రెడ్డి, డి. యస్. పి. శ్రీ మున్నిస్వామి నాయుడు గార్ల సలహా ప్రకారము సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ వాసుదేవరెడ్డి మరియు సబ్ ఇన్ స్పెక్టరు శ్రీ నర్సింగరావు దర్యాప్తుచేసిరి. పై దొంగలముఠాను చిల్లిలంబాడితాండ (జిల్లా నాందేడు మహారాష్ట్ర)లో ఫిబ్రవరి 7న అరెస్టుచేసి వాండ్ల దగ్గరనుండి దాదాపు రు. 969) విలువగల బంగారు, వెండి నగలు జప్తుచేసికోర్టు చలాన్ చేసిరి. మొత్తంగా మరియు వాని అనుచరులైన అర్గురికి మునిసిఫ్ మేజిస్ట్రేట్ ఎనిమిది నెలల శిక్షవిధించిరి.

మానోపాడు బ్లాక్ దుస్థితి

అలంపూరు, మార్చి 2

అలంపూరు తాలూకాలోని మానోపాడు బ్లాక్ ఏర్పడి దాదాపు మూడు సంవత్సరములైనది. కాని ఇంతవరకు గ్రామీణ ప్రజలకు ప్రణాళికల నిర్వహణపట్ల శ్రద్ధచూపుటట్టి వాతావరణము కల్పించబడలేదు. బ్లాక్ కేంద్రస్థానమగు మానోపాడులో ఆయా విభాగములకు సంబంధించిన ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు ఉండక పోవడము చాలా శోచనీయముగా నున్నదని ఇక్కడ భావింపబడుచున్నది. వీలును బట్టి ఈ అధికారులు వస్తూపోతూ ఉంటారట. ఈ మధ్య కొన్ని మాసముల క్రిందట కొత్తగా ఇక్కడికి వచ్చిన బి.డి.ఓ. గారు అభివృద్ధి కార్యక్రమాలపట్ల అశ్రద్ధచూపుటవల్ల గ్రామీణ రైతులకై ప్రభుత్వము ఇచ్చిన 40,000 రూపాయల లోన్ ఇంతవరకు రైతులకు ఇవ్వబడలేదు. బి.డి.ఓ. గారికి బ్లాక్‌లోని గ్రామాల పర్యటనకన్న హైద్రాబాద్ పర్యటన అధికముగానున్నట్లు తెలియుచున్నది. నూరు గ్రామాలు నలుబది గ్రామ పంచాయతీలుగల ఈ బ్లాక్‌లో జరుగవలసిన అభివృద్ధి కార్యక్రమాలు చాలా కలవు. రోడ్లు, నీటివనరులు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల భవనాలు మొదలగునవి గ్రామీణ ప్రజాహితమునకై ఈప్రాంతములో చేయవలసి యున్నది. ముఖ్యముగా ఈ ప్రాంత ప్రజలకు నీటి ఎద్దటి కలదు. అందుకు తగిన నీటివనరులు కల్పించుట అవసరమని ప్రజలు భావించుచున్నారు. (మా. వి)

పెనమలూర్‌లో గాంధీస్మారక నిధి కార్యకర్తల శిబిరం

విజయవాడ, మార్చి 2

గాంధీస్మారకనిధి ఆంధ్రశాఖ కార్యకర్తల శిబిరము 1961 సం॥ ఫిబ్రవరి 16, 17, 18, 19 వ తేదీలలో విజయవాడ తాలూకా పెనమలూరు గ్రామములోని గాంధీసేవా కేంద్రము (గాంధీఘర్)లో జరిగెను. 16 వ తేది మధ్యాహ్నము ప్రార్థనసూత్రయజ్ఞముతో కార్యక్రమము ప్రారంభమైనది

ఆంధ్రప్రదేశ్‌లోని నిధియొక్క గ్రామసేవా కార్యకర్తలు, తత్వప్రచారకులతోపాటు స్టేటుబోర్డుఅధ్యక్షులు ఎమ్. వి. కృష్ణారావుగారు, సంచాలకులు ఎస్. రామానంద్‌గారు, సభ్యులు కోడాలి ఆంజనేయులుగారు, చింతలపాటి సీతారామ చంద్రవర ప్రసాదమూర్తిరాజుగారు (ఎం.ఎల్.ఏ.), తల్లా ప్రగడ ప్రకాశరాయుడుగారు, ప్రభాకర్‌జీ నాలుగురోజులు పాటు వీరందరుకలసి ఉదయము, సాయంత్రముప్రార్థన, పారిశుద్ధ్యము, శ్రమదానము, సూత్రయజ్ఞము, గోష్ఠి కార్యక్రమములను నిర్వర్తించిరి. తత్వప్రచారకుడు తమ తమ కార్యక్రమములను నివేదించి అనుభవములను వెల్లడించడమేగాక గాంధీ జీవితమునకు సంబంధించిన వివిధ విషయములపై అనుభవయుక్తమైన వ్యాసములను వ్రాసి చదివిరి.

18 వ తేదిన ఎమ్.వి. కృష్ణారావు గాంధీస్మారకనిధి కార్యకర్తల విధులను గూర్చియును ఆ నిధి యొక్క ఆర్థిక పరిస్థితులను గూర్చియును తెలిపినారు. శ్రీ కోడాలి ఆంజనేయులు గారు ప్రస్తుత దేశ పరిస్థితులను వివరిస్తూ స్మారకనిధి కార్యకర్తలు చేయుచున్న పనిని మెచ్చుకొనిరి. రాజకీయ కక్షులకు అతీతముగ కార్యకర్తలు మెలగవలయునని హితోపదేశము చేసిరి. శ్రీ ప్రకాశరాయుడుగారు ప్రార్థన యొక్క పరమార్థమును గూర్చి మాట్లాడినారు.

19 వ తేదీ కార్యక్రమము వటమటలో శ్రీ సర్వోత్తమభవనములో జరిగినది. ఇచట జరిగిన గోష్ఠి కార్యక్రమములో విజయవాడలోనివిజయాట్యుటోరియల్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ లోకాల చిరంజీవిరావుగారు, తల్లా ప్రగడ ప్రకాశరాయుడుగారు, ఎస్. రామానంద్ గారు ప్రసంగించిరి.

పెనమలూరు గాంధీ గ్రామసేవా కేంద్ర సమన్వయ సంఘ సమావేశము 19-2-61 తేదీ సాయంత్రము శ్రీ సర్వోత్తమ భవనములో సమావేశమై ఈ శిబిరమును పెనమలూరులో నిర్వహించిన ఆంధ్రశాఖ పెద్దలకు తమ కృతజ్ఞత తెలుపుకొన్నది. ఈ సమావేశమునకు కేంద్ర అధ్యక్షులు శ్రీ తెన్నేటి పట్టాభి రామయ్యగారు అధ్యక్షత వహించినారు.

గూడూరులో ఏకపాత్రాభినయ పోటీ

గూడూరు, మార్చి 2

గూడూరు సంస్కృతి సమ్మేళనము సంఘం ఆధ్వర్యమున నెల్లూరు జిల్లా గూడూరునందు యీ సంవత్సరము మే నెల రెండవ వారములో తెలుగు నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు జరుపబడునని మద్రాసు నగరము నుండిగాని, ఆంధ్రప్రదేశమందలి ఏ ప్రాంతము నుండిగాని, నాటక సంస్థలు, వ్యక్తులు తమ అభ్యర్థనలను 5-4-61 తేదీలోగా పంపవలెనని ఒక ప్రకటన ద్వారా తెలుపబడింది.

భగవత్ గీతా ప్రవచనములు

మహబూబ్‌నగర్‌లో నిర్వహణ

మహబూబ్‌నగర్, మార్చి 2

శ్రీరామభక్తసమాజమువారియాజమాన్యమున స్థానిక రామ మందిరములో ఫిబ్రవరి 24 తేదినుండి 28తేది వరకు నాలుగురోజులు పండిత గోపదేవుశాస్త్రిగారి భగవత్ గీతా ఉపన్యాసములు జరుపబడినవి. ఈనాలుగు దినములు ఉదయము సాయంకాలము లందు ఆర్యసమాజము వారి పద్ధతి ప్రకారము విశ్వశాంతి యజ్ఞమదే పేరుతో హోమములు ఈశ్వరప్రార్థన జరిగినవి. రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు శ్రీ గోపదేవశాస్త్రి గారిచే భగవత్ గీతలోని భక్తి, జ్ఞాన, కర్మలపైన ఉపన్యాసములు జరుపబడినవి. వీరి ఉపన్యాసములు వినుటకై ప్రతిదినము స్త్రీ పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకై మహాభక్త బిరుదాంకితులకు పసుల కొండారెడ్డిగారు శ్రద్ధచూపినారు. (మా. వి.)

మిర్యాలగూడెం తాలూకాలో విద్యాభివృద్ధి

తగుసహకారమిచ్చుటకు జి. ఎస్. రెడ్డి సుముఖత

మిర్యాలగూడెం, మార్చి 2

మిర్యాలగూడెం పాఠశాలల దినోత్సవము మిర్యాలగూడెము స్థానిక పాఠశాల ఆవరణలో చాలా వైభవముగా జరిగినది. ఈ దినోత్సవములో ప్రధాన యతిథిగా పాల్గొన్న నల్లగొండ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డికి ఘనమయిన స్వాగతమివ్వబడినది. ఈ సందర్భములో యేర్పాటు చేయబడిన సమావేశములో శ్రీ జి. యస్. రెడ్డి ప్రసంగిస్తూ మిర్యాలగూడెము తాలూకాలో విద్యాభివృద్ధి సంతృప్తికరముగా లేదని అన్నారు. ఈ విషయములో విద్యార్థిసంఘము చాలా కృషి సల్పవలెనన్నారు. ఈ ప్రాంతములో మాధ్యమిక, సెకండరీ పాఠశాలల స్థాపన యెంత యో అవశ్యమన్నారు. ఈ విషయంలో మీరుచేసే ప్రయత్నానికి నేను సంపూర్ణ సహకారాన్ని అందజేస్తానన్నారు. విద్యార్థులనుద్దేశిస్తూ ఈ విధముగా పేర్కొన్నారు. వేల రూపాయల వెచ్చించి మీ చదువులకు మీ తల్లి దండ్రులు మిమ్మల్ని పట్టణాలకు పంపుతున్నారు. మరియు మీ తోటి విద్యార్థులు కొందరు ఆర్థిక పరిస్థితి బాగుగా లేక చదువులను విడచిపెట్టి యున్నారు. మీరు ఈ రెండు విషయాలు సదా జ్ఞాపక ముంచుకోవాలి. క్రమశిక్షణతో విద్య గరపాలన్నారు.

మిర్యాలగూడెం పాఠశాల వేలాది విద్యార్థికులను తయారు చేసిందనే పేరుతేవాలన్నారు. (మా. వి.)

ఒక మహోజ్వల నక్షత్రం రాలిపోయింది

ఏలూరు, మార్చి 2

"శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారి నిర్యాణవార్త నా హృదయాన్ని కలచివేసింది పవిత్ర గౌతమీ నదీ తీరాన్నుండి వీరు సంస్కృతాంధ్ర సాహిత్యాలలో అమోఘకృషి సల్పినారు. వీరి చిన్నకథలు ఆంధ్రప్రజానీకముయొక్క మన్ననలు పొందినవి. వీరి నిర్యాణం వల్ల ఆంధ్ర సాహిత్యాంబరమునుండి ఒక మహోజ్వల నక్షత్రము రాలిపోయింది దుఃఖముద్రమున మునిగి వున్నవారి కుటుంబమునకు నా హార్దిక సానుభూతిని తెలియ జేస్తున్నాను" అని ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సానుభూతి ప్రకటించారు.

ఆదిలాబాదులో సహకార స్పిన్నింగ్ మిల్లు

మంచిర్యాల, మార్చి 2

28-2-61న ఆదిలాబాదు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. నర్సారెడ్డి గారు మంచిర్యాలకు వచ్చిన సందర్భమున "ఆదిలాబాదులో 31 లక్షల రూపాయల వ్యయంతో సహకార స్పిన్నింగ్ మిల్లు నెలకొల్ప బడుతుందని, దీనికి ప్రభుత్వం 15 లక్షలుఇస్తుందని, ఈ జిల్లాలో ప్రతి తాలూకా సమితి కనీసం 10 వేల రూపాయల విలువగల షేర్లు కొనాలని, ఇంకా తెలంగాణా వాసులను కూడా షేర్లు కొనుమని విజ్ఞప్తిచేశారు.

ఆర్యసమాజ్ ఊరేగింపు

హైద్రాబాద్, మార్చి 2

ప్రతి సంవత్సరమువలెనే యీసంవత్సరముకూడ హోలీ సందర్భముగా మార్చి 3వ తేది సాయంత్రము 3 గంటలకు ఆర్యసమాజ్ (సికింద్రాబాదు) ఆధ్వర్యమున ఊరేగింపు నిర్వహింపబడును. "ఓం" పతాకముతో రాష్ట్రపతి రోడ్‌నందలి ఆర్యసమాజ్ మందిరమునుండి బయలుదేరి యీ ఊరేగింపు ప్రారంభమవుతుంది.

మార్కండేయ మహర్షి విగ్రహ ప్రతిష్ఠ

(మా.వి)

నిజామాబాదు, మార్చి 1

లోలం తాలూకా నిజామాబాదు గ్రామములో మార్కండేయ మహాఋషి విగ్రహ ప్రతిష్ఠ మరియు మహాకుంభాభిషేకము ఫిబ్రవరి 20 మొదలుకొని ఫిబ్రవరి 25 న అంతమొందినది. ఈ ఆరురోజులలో యజ్ఞములు, హోమములు, వేదములపఠన మొదలగు ధర్మ కార్యక్రమములు కడు ఉత్సాహముతో జరుపబడినవి. పై కార్యక్రమము శ్రీ కె.కె.గోవింద రామానుజ భాగవతార్ గణితా రూఢ జ్యోతిష విద్వాంసుల ఆధ్వర్యములో జర్పబడినది.

25 వ ఫిబ్రవరి బహిరంగ సభకు పూనా (పట్టణ) భవానిపేట మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మిట్టపల్లి మల్లయ్య అధ్యక్షత వహించిరి. నిజామాబాదు పద్మశాలి సంఘాధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. మల్లయ్య తమ ప్రసంగములో ఇలా అన్నారు: "మీరు మార్కండేయ మందిరమును స్థాపించుకొని మన యొక్క పురాతన ధర్మమూర్తిని మన మనస్సులో ఆరాధించుటకు మేలు కల్పించినందుకు నేను చాల సంతోషించుచున్నాను. ప్రతి పనిని చేయుటకు సంఘబలము అవసరమన్నమాటను మీ కార్యక్రమమే నిరూపించు చున్నది. మన పద్మశాలి వాండ్లు చాల వెనకబడి వున్నారు కాని స్వతంత్రము లభించిన తదుపరి దినదినము అభివృద్ధిలోనికి వస్తూనే యున్నారని మనవి చేయుచున్నాను. మేము మార్కండేయ విగ్రహస్థాపన నిజామాబాదులో స్థాపించుట కొరకు తగు సన్నాహాలు చేయుచున్నాము. శ్రీ యుతులు కురుకెల్లి పోశెట్టి, అంకం నర్సయ్య (పూనా) నిజామాబాదు పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు రామస్వామి, నిజామాబాదు పట్టణ కాంగ్రెసు కార్యదర్శి బి. యల్. గంగారాం, డిలింబాద్రిగార్లు, పలు గ్రామముల ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

హెచ్.ఎస్.సి. పరీక్షలు

భానాపూర్, మార్చి 1

ప్రతి సంవత్సరం హెచ్. ఎస్. సి. పరీక్షలు సప్లిమెంటరీవి అక్టోబరులోను వార్షిక పరీక్షలు మార్చిలో జరగడం సహజం కనుక ఈ సంవత్సరం వార్షిక పరీక్షలు మార్చిలో పెడితే చాల కష్టముగా నుండును. ఎందుకనగా ఈ సంవత్సరం జనాభా లెక్కలు ఫిబ్రవరినుండి మార్చివరకు నున్నవని అందరికి తెలిసిన విషయమే. అందుచేత ఈ హెచ్.ఎస్.సి. పరీక్షలు సామాన్యముగా మెట్రిక్ ఉత్తీర్ణులు కాని ఉపాధ్యాయులును ఇతర ప్రయివేట్ వ్యక్తులును ఇతర కార్యాలయములలో పనిచేయువారును కలరు. అందుచేత ఈ సంవత్సరపు జనాభా లెక్కలు అధికభాగం ఉపాధ్యాయులకు ఇవ్వడం అందరికి తెలిసిన విషయమే కాక ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులకు కూడ జనాభా లెక్కల సేకరణ నుండడం చేత హెచ్.ఎస్.సి. విద్యార్థులకు కూడ సరిగా పాఠములు జరుగలేదనియును, పరీక్షలు ఇవ్వదలచుకొన్న ఉపాధ్యాయులకు కూడ సరిగా చదవడం కాలేదనియును తెల్పుచున్నారు. వారు వారియొక్క చదువులు కొనసాగనందున అఖిలభారత జనాభా లెక్కల సేకరణ కమీషనర్ శ్రీ అశోక్ మెహతా గారికి కూడ తెల్పనున్నారు. ఆంధ్రప్రదేశ్ జనాభా లెక్కల సేకరణ అధికారికి తెల్పినట్లు కూడ తెల్యుచున్నది. కనుక ఈ హెచ్. ఎస్. సి. పరీక్షల విషయం పత్రికలలో కూడ నెప్పుడు యుంటెదరో తెల్యక పాయెనని యును ఏప్రిలు నెలలో జరుగవలెననియు భానాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులును ఉపాధ్యాయులును ఒక విజ్ఞప్తి చేశారు.

నల్లగొండ కళాశాల వార్షికోత్సవం

(మా. వి.)

నల్లగొండ, మార్చి 3

నాగార్జున కళాశాల నల్లగొండ వార్షికోత్సవము గత నెల 28న జరుపబడినది. సాయంకాలం 5 గంటలకు శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ఆర్థికమంత్రి అధ్యక్షతను సభ ఏర్పాటు చేయబడినది. సభకు కొన్నివందలమంది ఆహ్వానితులు హాజరయ్యారు. కళాశాల కార్యదర్శి నివేదికను సమర్పించారు. పలువిధములయిన విచిత్ర వేషధారణ జరుపబడింది. 1960-61 సంవత్సరమున వివిధరకములయిన పజిల్లులలో అగ్రస్థానము పొందినవారికి, ఆటలు, వ్యాసరచన పోటీలలో పాల్గొని ఉన్నతస్థాయిని అలంకరించిన వారికి ఉచితరీత్యా బహుమతి ప్రదానము చేయబడింది. సభాధ్యక్షులు శ్రీబ్రహ్మానందరెడ్డిచేసిన ప్రసంగంలో కళాశాల ప్రగతిని పేర్కొంటూ విద్యార్థులకు హితవొసంగారు తదుపరి కొన్ని సాంస్కృతిక కార్యకలాపాల అనంతరము సమావేశము ముగిసింది.

హరిజన వెనుకబడిన తరగతులకు సహాయం

నల్గొండ జిల్లా పరిషత్తులో 6 వ స్థాయీ సంఘం ఏర్పాటు

నల్గొండ, మార్చి 2

నల్లగొండస్థానికములో హరిజన విద్యార్థులకై సాంఘిక సంక్షేమ శాఖ వారిచే నిర్మింపబడిన వసతిగృహ మూడవ వార్షికోత్సవము చాలా జయప్రదముగా జరిగినది.

ఈ సందర్భములో 24-2-61 సాయంత్రము 6 గంటలకు ఒక సమావేశము ఏర్పాటు చేయబడినది. ఈ సమావేశమునకు నల్లగొండ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి బి. ఎ. ఎల్. ఎల్. బి. అధ్యక్షత వహించారు. కీ॥శే॥ శ్రీ డా॥ అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు ఈ వార్షికోత్సవ సందర్భములో ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నల్లగొండ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి దీనారాణి ఎం. ఎ. ఎల్. ఎల్. బి., బి. యిడి. బహుమతుల ప్రదానము చేశారు. ఈ వసతి గృహ విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరించుచున్నట్లు పరిస్థితిని బట్టి భావించబడినది. ఈ వార్షికోత్సవ సభకు సుమారు 15 వందల మంది సభికులు హాజరయినారు. ఆహూతులైన సభికులను హరిజన విద్యార్థులను హరిజన విద్యార్థుల పెద్దలు ఉచితరీత్యా ఆహ్వానించారు. క్రమశిక్షణకు ప్రాధాన్యమిచ్చి నిరాడంబరంగా జరిగిన సమావేశము నల్లగొండలో యిది ప్రథమమని చెప్పవచ్చును. ఈ సందర్భములో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతి ఘట్టంలో గూడా సభికుల మన్ననలు అందచేయబడినవి. కాని ఒక్క విషయములో మాత్రము సభికులు చాలా బాధపడ్డారని చెప్పవచ్చు. యీ వసతి గృహ పరిసరములో సున్నము బట్టీలు కాల్చుట వలన అదుర్వాసన వలన సభికులు చాలా బాధపడ్డారు. సభికులు కొంత సేపు మాత్రమే బాధపడ్డారు. కాని సర్వదా అక్కడ నివసించే విద్యార్థులు యీ బాధను ఎలా భరించ గలుగుతున్నారు? వైద్యశాస్త్రరీత్యా అదుర్వాసన మానవుని శరీరమునకు హాని చేకూరుస్తుందని ప్రతి వారికి తెలుసు. కాని యీ వసతిగృహ నిర్వహణ చేసే సాంఘిక సంక్షేమ శాఖ ఏమి చేస్తుంది. సమాజాన్ని అభివృద్ధి చేసే పంచాయితి సమితి యీ విషయంలో తటస్థంగా వుంది. స్థానిక మునిసిపాలిటీ యీ విషయంపై ఎందుకు చర్య గైనడంలేదో చాలా శోచనీయము. పరిస్థితిని అర్థం చేసుకున్న నల్లగొండ జిల్లా పరిషత్తు చైర్‌మన్ శ్రీ జి. యస్. రెడ్డి యీ విషయంలో తగు చర్యలు గైకొని హరిజనవిద్యార్థుల ఆరోగ్య పోషణకుతగు సౌకర్యముఏర్పరుస్తారనిఆశించబడింది

ఈ సందర్భములో నల్లగొండ జిల్లా పరిషత్తు చైర్‌మన్ శ్రీ జి. యస్. రెడ్డి ప్రసంగిస్తూ నల్లగొండ జిల్లా హరిజన మరియు వెనుకబడిన విద్యార్థులకై వసతిగృహాలు ఏర్పాటు చేయడము జరిగింది. యీ కార్యక్రమములో ఆంధ్ర రాష్ట్రములో తెలంగాణా జిల్లాలలో నల్లగొండ జిల్లా చాలా పురోగమించిన దన్నారు. యింత అభ్యున్నతిని సాధించడానికి బదలీ అయిపోయిన శ్రీ బి. కె. పెంటయ్య సాంఘిక సంక్షేమాధికారి కృషియేనని చెప్పవచ్చును. యింతకు పూర్వము యీ వసతి గృహాలపై నిర్వహణ జిల్లా పరిషత్తు లేకుండెను. కాని 4 నెలలకు పూర్వము వీటి నిర్వహణ బాధ్యత జిల్లా పరిషత్తుకు అప్పజెప్పబడినది. యీ కొద్ది సమయములో వసతి గృహాలకు అవసరమయిన సహాయాన్ని అందజేయ లేకపోయినా మన్నారు. హరిజన వెనుకబడిన తరగతుల సంక్షేమ విషయాలను పరిశీలించడానికి జిల్లా పరిషత్తులో 6 వ స్థాయీ సంఘము ఏర్పాటు చేయబడే అవకాశం వుందన్నారు. హరిజన విద్యార్థుల పరిస్థితిని అవగాహన చేసు

అఖిలభారత పశువుల మరియు కోళ్ళ ప్రదర్శనము

హైదరాబాదు, ముఖరంజాహిరోడ్డునందలి
పారిశ్రామిక ప్రదర్శన ఆవరణలో
1961 మార్చి నెల 5 నుండి 12 వ తేదీ వరకు
జరుపబడును.

ఆకర్షణీయములు: 1. అఖిలభారత పశువుల మరియు కోళ్ళ పోటీలు.
2. ఆంధ్రప్రదేశ రాష్ట్ర గోసంవర్ధన సమ్మేళనము
3. పాడి ఆవుల పోటీలు. లాగుడు పందెములు. దున్నకపు పరీక్షలు. రెండెడ్ల బండ్ల పరుగు పోటీలు.
4. ప్రతిదినము వివిధగాన, నృత్య, సినీ మా ప్రదర్శనములు.

ఆంధ్రప్రదేశ రాష్ట్రపశుసంవర్ధకశాఖ వీటికి తగుసన్నాహములు చేయుచున్నారు.

ప్రవేశము ఉచితము.

టీచర్లకు జట్లవారీగా ఓరియంటేషన్ ట్రైనింగ్

సికింద్రాబాదు, మార్చి 2

మేడ్చల్ ప్రభుత్వ ప్రాతిపదిక విద్య శిక్షణ పాఠశాలలో ఫిబ్రవరి మాసములో హైద్రాబాదు జిల్లా పరిషత్తు, సికింద్రాబాద్ నగరం పంచాయతి సమితులకు చెందిన వివిధ పాఠశాలలలో నియమితులైన ట్రైనింగ్ పూర్తిచేసిన, ట్రైనింగ్ పూర్తి చేయని ఉపాధ్యాయులకు చెందిన రెండు జట్లు ఓరియంటేషన్ ట్రైనింగ్ పొందటం పూర్తి అయింది. మూడవ జట్టుకు శిక్షణ యివ్వటం యీ నెల 6 నుంచి ప్రారంభమై 15 రోజుల పాటు జరుగుతుంది. ఆఖరు జట్టుకు 5 రోజులపాటు మార్చి 21 నుండి శిక్షణ యివ్వబడుతుందని తెలుస్తున్నది.

నేటి రాత్రి నేటి రాత్రి

మహత్తర సాహసోపేత కృత్యములుగల వీరోచితగాథ.

పి. ఎస్. వి. పిక్చర్స్:

విప్లవ వీరుడు

(తెలుగు)

తా: అంజలీదేవి, జెమినిగణేశన్, కమలాలక్ష్మణ్, వీరప్ప, ఎమ్. ఎన్. రాజం.

సాగర్ మనోహర్ శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్

ఆటలు: 2-30, 6-00 & 9-30 గం॥

(Trupix). — ఈస్ట్ ఇండియా విడుదల.

మహబూబు నగర్ పురపాలక సంఘం ఎన్నికలు

మహబూబునగరం, మార్చి 2

రాబోవు ఏప్రిల్ మాసములో జరుగనున్న మున్సిపాల్టీఎన్నికల సంరంభము యొక్క అంజడి మహబూబు నగరు పట్టణములో విచిత్రమైన వాతావరణములో ప్రారంభమైనది. ఈ ఎన్నికల తేదీలు మార్చి 20 అభ్యర్థుల నామినేషన్ మార్చి 28 స్క్రూటిని మార్చి 26 విడ్రా. ఏప్రిల్ 26 తేదిన పోలింగ్ జరుపుటకై ప్రభుత్వము నిశ్చయించినట్లు తెలిసినది. ఈ సందర్భములో స్థానిక మున్సిపాల్టీలో అభ్యర్థులను నిలబెట్టుటకై రాజకీయ పార్టీలేకాక మత దృక్పథము గల సంస్థలు కూడా తమ అభ్యర్థులకై ప్రయత్నించుచున్నట్లు తెలిసినది. కాంగ్రెస్ వారు అభ్యర్థులకు పార్టీ నుండి టిక్కెట్టు లేకుండా ఎన్నికలు నిర్వహించుటకై తగిన వాతావరణమును సిద్ధపరచుచున్నారు. కొన్ని మాసముల క్రిందట ఎన్నికలకై స్థాపించబడిన పౌర సంఘము వారు ప్రచ్ఛన్న కమ్యూనిస్టులతో సవాతమ అభ్యర్థులను నిలబెట్టుటకై సమావేశములు గావించుచున్నారు. పది సంవత్సరముల తరువాత ఇప్పుడు జరుగుచున్న ఈ ఎన్నికలలో వ్యక్తులు కొందరు తమ అభ్యర్థిత్వమును గట్టి పరచుకొనుటకై వివిధ రూపాంతరములతో కృషి గావించుచున్నందువలన పోటీపడు అభ్యర్థుల సంఖ్య రోజు రోజుకు పెరుగుచున్నది. ఉత్తమ అభ్యర్థులను గెలిపించటములో మహబూబునగర పట్టణ ప్రజలకు ఇది పరీక్షా సమయముగా భావింపబడుచున్నది (మా. వి)

నగర వార్తలు

కళాశాల విద్యార్థుల యిన్‌స్టిట్యూట్ వార్షికోత్సవం

హైద్రాబాదు త్రూప్ బజారులోని కళాశాల విద్యార్థుల యిన్‌స్టిట్యూట్ వార్షికోత్సవాలు మొన్నటితో ముగిశాయి. ఆఖరురోజు కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సతీ సమేతంగా హాజరైనారు.

శాసనసభ్యులు కొత్తూరి సీతయ్య గుప్త, బసవమాణయ్య సభలో ప్రసంగించిన తర్వాత బేబిరాణి నృత్య ప్రదర్శనం జరిగింది. యం. జి. ఖాన్ వందన సమర్పణ చేశారు.

సర్వోదయ వాదుల సమావేశం

18 వ అఖిల భారత సర్వోదయ సమ్మేళనం సందర్భంలో నెలకొల్పబడ్డ ఉపసంఘ సమావేశకర్తల సమావేశం గాంధీభవన్‌లో గత ఆదివారం నాడు జరిగింది. సమ్మేళనం పశ్చిమ గోదావరి జిల్లా నారాయణపురం గ్రామ సమీపంలోని సర్వోదయపురములో జరుపుటకు సమావేశంలో సభ్యులు నిర్ణయం తీసుకొన్నారు. ఈ సందర్భంలో గ్రామోద్యోగ ఎగ్జిబిషన్ యేర్పాటు చేయ నిశ్చయించబడింది.

ఐ. ఎన్. టి. యు. సి. సంఘ నిర్వహణ కార్యదర్శి రాజీనామా

సంస్థలో యేర్పడిన ముఠా రాజకీయాలకు నిరసన తెలుపుతూ భారత నేషనల్ యూనియన్ కాంగ్రెస్ హైదరాబాదుశాఖ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ పి. అమరేంద్రనాయుడు తమపదవికి రాజీనామా యిచ్చినట్లు నిన్న ఒకప్రకటన చేశారు.

నవ్యకళా కేంద్రం వార్షికోత్సవం

సికింద్రాబాద్, సీతాఫలమండిలోని నవ్యకళా కేంద్రం ప్రథమ వార్షికోత్సవం యీనెల 17 న (ఉగాదినాడు) తేదీ సాయంత్రం రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు అధ్యక్షతన జరుగుతుంది.

ఒంగోలులో లుముంబా మృతికి సంతాపం

ఒంగోలు, మార్చి 2

ఒంగోలు పట్టణ పౌరుల ఆధ్వర్యమున కాంగో మాజీప్రధాని లుముంబా మృతికి సంతాపం తెలియ చేసే నిమిత్తం సభ ఏర్పాటు చేయబడింది. సభకు శ్రీ కరవది వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు డా॥ బి. వి. యల్. నారాయణ (యం. యల్. ఎ) సి. వి. యస్. శాస్త్రి, గుండ్లపల్లి ఆదినారాయణ, కె. వి. నరసింహం గారలు ప్రసంగించారు. లుముంబా మృతికి తమ హృదయ పూర్వక సంతాపము వెలిబుస్తూ సభలో తీర్మానించబడినది. ఐక్యరాజ్య సమితి వెంటనే యీ విషయంలో సత్వర విచారణ జరుపవలెనని, భారత ప్రభుత్వము "గిబంగా" ప్రభుత్వమునే బలపరచవలెనని సభలో కోరుచు తీర్మానించారు. (మా. వి.)

నేడు సా॥ 2-45 నుండి మహత్తరమైన ప్రారంభం

ఉత్తమ వినోదము నొసగు ఇంపైన సంగీతమయ చిత్రం. ఆకర్షణీయ అసమాన నృత్యములుగల అద్భుత కథా వస్తువు.

తా: కృష్ణకుమారి, సి. ఎస్. ఆర్, సూర్యకాంత, నాగభూషణం, మరియు. సంగీతం: పెండ్యాల.

రాహత్ ముషీరాబాద్ — చిత్రా సికింద్రాబాద్ — లక్ష్మి వరంగల్

నేడు 3 ఆటలు: 2-45, 6-0, 9-30

సుందర్ పిక్చర్స్ విడుదల. —:ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్ కలదు:—

(Trupix)

నేడు సా॥ 3-30 నుండి
విడుదల
రూపాలా పిక్చర్స్
శ్రీమాన్ సత్యవాది

SHRIMAN SATYAWADI

తా॥ రాజ్‌కపూర్, షకీల, నజీర్ హుసేన్.
దర్శకత్వం: ఎస్. ఎమ్. అబ్బాస్.
సంగీతం: దత్తారామ్,

అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 8-30, 6-30 మరియు 9-30.
—మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

(Trupix)

ప్రకటన

జిల్లా పరిషత్తు నల్లగొండ

నల్లగొండ జిల్లాపరిషత్తున్ను, పంచాయితి సమితీల అధికారములో వున్న ప్రాంతములలో పనిచేయుటకు యీ క్రింద వివరించిన ఉద్యోగములకు 10-3-1961 తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. తగిన అర్హతలు కలవారు తగిన ఉద్యోగములకు దరఖాస్తులు కార్యదర్శి, జిల్లాపరిషత్తుకు సమర్పించుకొని 15-3-1961 తేదీన తమ స్వంతఖర్చులతో జిల్లాపరిషత్తు ఆఫీసు నల్లగొండ డ్రిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీ ముందు ఉదయం 11 గంటలనుండి ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. ఎన్నుకొనబడిన అభ్యర్థులు నిర్ణయించిన శిక్షణపొందవలెను. దరఖాస్తులను సాదా కాగితము మీద యీ క్రింది వివరములతో పంపవలెను.

.....ఉద్యోగమునకు దరఖాస్తు.

1. దరఖాస్తుదారుని పేరు:
2. తండ్రి పేరు
3. స్త్రీస్తుతపు చిరునామా
4. శాశ్వతపు చిరునామా
5. పుట్టిన తేదీ, స్థలము
6. విద్యార్హతలు
   ఎ. జనరల్
   బి. ప్రొఫెషనల్ లేక టెక్నికల్
7. గడచిన ఐదుయేండ్లలో ఒక యేడాది కంటే హెచ్చుగా నుండిన స్థలము, అడ్రసు.
8. ఇదివరకు ఉద్యోగము చేసియున్న యెడల ఆ వివరము.

అభ్యర్థి చేవ్రాలు

అభ్యర్థులు తమదరఖాస్తులను క్రింది సంతకం దారునకుఅడ్రసు చేస్తూ కవరు పైభాగమున".....ఉద్యోమునకు దరఖాస్తు" అని వ్రాయవలెను. యోగ్యతా పత్రముల నకలు మాత్రమే అటెస్టు చేయించి పంపవలె అర్హతలు, వయఃపరిమితి, షరతులు, నిబంధనలు, ప్రతి ఉద్యోగమునకు ఎదురుగా వివరింపబడియున్నవి.

స్త్రీతి దరఖాస్తుదారు నల్లగొండ జిల్లాపరిషత్తుకు యీ క్రింద చూపబడిన వద్దులో రు. 5లు అయిదు రూపాయిలు ప్రభుత్వ ఖజానాలో గాని, స్టేట్ బ్యాంక్‌లోగాని చెల్లించి పొందిన చలానాను దరఖాస్తుతో జతపరచి పంపవలెను. యీ రుసుమును మనియార్డరుద్వారా లేక పోస్టేజి స్టాంపు ద్వారా, లేక ఇండియన్ పోస్టలు ఆర్డరు ద్వారా, లేక మరియే ఇతర విధముగా చెల్లించినను అంగీకరింపబడదు. షెడ్యూల్డు కులములు, లేక షెడ్యూల్డు తెగలు లేక వెనుకబడిన జాతులకు చెందిన అభ్యర్థులు రుసుము చెల్లించనక్కరలేదు. పైమూడు తరగతులకు చెందిన అభ్యర్థులకు వయఃపరిమితి 5 యేండ్లవరకు సడలింపబడును.

S. Deposits and advances Part II deposits not bearing interest
C. Other deposit accounts deposit of local fund Zilla Parishad Fund.

షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు, లేక వెనుకబడిన జాతులకు చెందిన వారమని తేలుపుకొను అభ్యర్థులు తమ దరఖాస్తులతోపాటు తమ తాలూకా తహశీల్దారు లేక డిప్యూటి తాశీల్దారు వారి నుండి ఇందుకు సంబంధించిన సర్టిఫికెటు తీసి పంపవలెను.

పైన తెలిపిన విధముగా పంపని దరఖాస్తులు అంగీకరింపబడవు. ఇదివరకే ప్రభుత్వంలోగాని, లేక స్థానిక సంస్థలలోగాని పనిచేయు దరఖాస్తుదార్లు, తాము పనిచేయు ఆఫీసు అధికారిద్వారా తమ దరఖాస్తులను పంపవలయును.

వరుస నెం.	ఉద్యోగంపేరు	ఖాళీలు	జీతంస్కేలు	15-3-61 నాటి వయస్సు	కనీసవిద్యార్హత	ఇతర వివరము 3
1.	2.	3.	4.	5.	6.	7.
1.	లోయరు డివిజను గుమాస్తాలు.	16	50-3-92-4-120	18 నుండి 25 ఏండ్లలోపు	ఎస్ ఎస్. ఎల్. సి. పరీక్షయందు ఉత్తీర్ణులై కాలేజిలో ప్రవేశించుటకు యోగ్యత కలిగి యుండవలెను. లేదా వాటికి సమమైన విద్యార్హత కలిగి యుండవలెను.	
2.	టైపిస్టులు.	5	50-3-92-4-120	18 నుండి 25 ఏండ్ల లోపు	ఎస్.ఎస్.ఎల్.సి. గాని హెచ్. ఎస్.సి. గాని పరీక్షయందు ఉత్తీర్ణులై కాలేజిలోప్రవేశించుటకు యోగ్యత కలిగియుండవలెను. మరియు ప్రభుత్వముచే నడుపబడిన టైపు రైటింగు పరీక్షయందు ఉత్తీర్ణులై యుండవలెను.	
3.	గ్రామసేవకులు వి ఎల్. డబ్ల్యు.ఎస్ ట్రైనింగుకు.	15	,,	18 నుండి 30 ఏండ్ల లోపు	ఎస్.ఎస్.ఎల్.సి. గాని హెచ్. ఎస్. సి. పరీక్షయందు ఉత్తీర్ణులై కాలేజిలో ప్రవేశించుటకు యోగ్యత కలిగి యుండవలెను.	
	ప్రస్తుతపు పోస్టింగుకు.	4	,,	,,		
4.	గ్రామసేవికలు ప్రస్తుతపు పోస్టింగుకు.	7	,,	,,	ఎస్.ఎస్.ఎల్.సి. గాని హెచ్. ఎస్.సి. గాని ప్యాసయి లేదా 8 వ ఫారం ప్యాసయి చేతివనిలో ట్రైనింగు అయినవారు.	
5.	మెటర్నిటీ అసిస్టెంటులు ప్రయిమరీ హెల్తు సెంటరన్.	16	41 2-61-3-85	,,	ప్రభుత్వము గుర్తించిన సంస్థలయందు మిడ్‌వైఫరీ ట్రైనింగు పొందినవారు.	
	రూరల్ డిస్పెన్సరీస్.	14	50 ఫిక్స్‌డ్	,,		
6.	కాంపౌండర్లు ప్రైమరీ హెల్తు సెంటర్.	1	50-3-92-4-120	,,	హెచ్ ఎస్ సి ప్యాసయి, ప్రభుత్వంచే గుర్తింపబడిన సంస్థ నుండి కాంపౌండింగ్ సర్టిఫికెటు పొందియుండవలయును.	
7.	సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు.	20	45-2-55-3-120	18 నుండి 25 ఏండ్ల లోపు	హెచ్ ఎస్.సి ట్రైనింగు గాని హెచ్.ఎస్.సి బేసిక్ ట్రైనింగు వారికి మాత్రమే.	

గమనిక: డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీచే సెలక్టు కాబడిన అభ్యర్థులు ఖాళీలు ఏర్పడినప్పుడు పిలువబడుదురు. ఖాళీలు లేనప్పుడు వారలకు ఉద్యోగములుయిచ్చి తీరవలయునన్న నిబంధన లేదు.

తాత్కాలిక కార్యదర్శి
జిల్లా పరిషత్తు నల్లగొండ

Edited [illegible] lished by N. Narotham Reddy
for the Golconda Publication Ltd Col[illegible] a
Printing Press Hyderabad (A. P.)